Reg. No. 1118. 31/5/57 అనుబంధము నిమపత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Tuesday, 24-8-43 No. 122

కాంగ్రెసునాయకుల విడుదల హిందూనాయకుని ప్రకటన

హైద్రాబాద్, ఆగస్టు 23:—

భారతప్రతిష్టంభనం బ్రిటనుకుగాని, భారతదేశానికిగాని లాభకరంకాదని, కాంగ్రెసునాయకులను విడుదలచేసి, జాతీయప్రభుత్వం స్థాపించవలెననీ, పాకిస్థానంవల్ల మతసమస్య పరిష్కారంకాదని హిందూమహాసభానాయకుడు రాజా మహేశ్వరదయాల్ గారు ప్రకటించిరి.

అ. భా. హిందూమహాసభ కార్యవర్గ సభ్యుడు రాజా మహేశ్వరదయాళుగారు ఇప్పటికి పచ్చిరోజులు నిజాము కార్యవర్గ సభాధ్యక్షుడగు ఛటారీనవాబు అతిథిగా నుండెను. బొరంగాబాదు వెళ్లిపోవు సమయమున పత్రికాప్రతినిధులతో ప్రసంగించుచు ఆయన యిట్లు చెప్పెను:—

దేశమునందలి ప్రతిష్టంభనము బ్రిటనుకుగాని, భారతదేశమునకుగాని లాభదాయకముకాదు. బ్రిటిషువారిపై భారతీయులకు ఆగ్రహము నానాటికి హెచ్చుచున్నది. వెంటనే కాంగ్రెస్ నాయకులను వదలివేసి, వారితోను, ఇతరపార్టీలవారితోను ఆలోచించి కేంద్రమునందును, రాష్ట్రములయందును జాతీయప్రభుత్వముల నేర్పరుపవలెను. కాంగ్రెసు నాయకులు జపానుకు అనుకూలురను ఆరోపణము యెవ్వరికిని వచ్చరు. కాంగ్రెసుతో సంబంధములేని మాకుగూడ వచ్చరు.

పాకిస్థాను నిరుపయోగము

పాకిస్థాను అనుపదమును స్పష్టముగా నిర్వచింపకపోవుటచే, అందువిషయమై అభిప్రాయము వెలిబుచ్చుట కష్టము. పాకిస్థాను అనగా దేశవిభజన అని అర్థమగుచున్నది. ప్రత్యేకజాతులకు స్వయంనిర్ణయాధికార మొసంగవలెనను కోర్కెను అర్థముచేసికొన వీలనునుగాని మైనారిటీలకు స్వయంనిర్ణయాధికార మొసంగవలెనను కోర్కె అర్థముకాకుండనున్నది. పాకిస్థానవల్ల భారతదేశమునందలి మతసమస్యలు పరిష్కారమగవు. భారతదేశమందంతటనున్న ముహమ్మదీయులు పాకిస్థానులోనికి వెళ్లి నివాసమేర్పరుచుకొనవలెనను సూచన ఆచరణీయముకాదు. పాకిస్థానుకు ప్రతిపాదకులగు ముహమ్మదీయమిత్రులు సం॥ రా॥ లలో నాకనేకులు కలరు.

సం॥ రా॥ బైఎలెక్షను

బైఎలెక్షనులో కాంగ్రెసువారితో పోటీచేసి నాలుగుస్థానములు గెలిచినందుకు ముస్లిములీగువారు ఆనందధ్వనులనుచున్నారు కాని పాకిస్థాను, అఖండ హిందూస్థానము వంటి గొప్పసమస్యలు, ఈవిజయమునుబట్టి తేలనివి గావు. కాంగ్రెస్ నాయకులును, ముఖ్యముగా ఖాన్ అబ్దుల్ గఫూరుఖాన్ గారును చెరసాలలో నుండుటచేత పరిహద్దు రాష్ట్రప్రజలకు నాయకులు లేకపోయిరి. రాష్ట్రములో రాజ్యాంగ విధానము రద్దయిపోవుచవలెనా లేదా యనునది అసలు సమస్యయనుటచే గవర్నరు పరిపాలనమునందేకే మంత్రివర్గ పాలనమైనను మంచిదని ప్రజలు తలచుట సహజము.

విదేశీయుల సహాయ మపేక్షించరాదు

విదేశీయుల సహాయమును భారతీయులపేక్షింపరాదు. భారతదేశములోనికి అమెరికావారికి పాదుకొనుతి యున్నను, భారతదేశపు స్వాతంత్ర్యపరిష్కారవిషయమున వైస్రాయింటు యాజమాన్యపు చర్చలుగారిని ప్రోత్సహించుటకు నమ్మకము నాకు లేదు.

అస్పృశ్యతవిషయములో రాజీపోవు హిందూ మహాసభ జరుగునపరకు అస్పృశ్యులకు ఆలయప్రవేశము కలగనివడని సవర్ణహిందువులు ప్రతిజ్ఞచేయవలెను. ఈ క్లిష్టసమయమున సభాధ్యక్షులు పరిహరించు డా॥ శ్యామప్రసాదముఖర్జీ అస్పృశ్యుల తరఫున మాట్లాడుచున్నారు. సవర్ణహిందువులిష్టానే ఆయన అధ్యక్షుడుగా నెన్నుకొనబడునని తలచుచున్నాను.

ఖార్కావు రష్యనుల హస్తగతమైనది

యూక్రేను పునరాక్రమణకు అనుకూల్యము

ఖార్కావు విజయయోధులగూర్చి స్టాలిన్ ప్రశంస

మాస్కో, ఆగస్టు 23:—

యూక్రేనురాష్ట్రంలోని ఖార్కావునగరం రష్యనుల స్వాధీనమైనది. ఖార్కావునగరాన్ని తమసేనలు ఖాళీచేసినట్టు జర్మను రేడియో అంగీకరించినది. రెండుసంవత్సరములలోపల ఖార్కావునగరం ఒకచేతి నుంచి వేరొకచేతికి మూడుట కిది నాలగవమారు. ఖార్కావునగరము తమ స్వాధీనమైనందున యూక్రేను సంపూర్ణాక్రమణకు రష్యనులకు చక్కని అనుకూల్య మేర్పడినది.

యూక్రేనులో ఖార్కావు సోవియటు హస్తగతమైనట్లు నేటి సోవియటు ప్రకటనలో ఇట్లు కలదు:—

మా సేనలు పడమరనుండియు వాయవ్యమునుండియు తూర్పునుండియు నగరములో ప్రవేశించి అచ్చట శత్రువు ఏర్పరచిన రక్షణస్థానములను వశపరచుకొనెను. నగరమును రక్షించు జర్మనుసేన ఛిన్నాభిన్నమైనది. నగరము యావత్తు మాస్వాధీనమునకు వచ్చినది. శత్రువుకు కలిగిన నష్టము పారము. జర్మనులు పారిపోవుచున్నారు. అలసిసొలసి యుద్ధసామగ్రి విడిచి పోగా దానిని మేము భద్రపరచుకొంటిమి."

స్టాలిను ప్రకటన

ఖార్కావు విజయసందర్భమున వాటాటిన్ మాలినోవస్కీ సేనానుల ద్వారా రష్యను సేనలకు స్టాలిను పంపిన సందేశము:—"ఖార్కావు విముక్తికై అత్యద్భుత సామర్థ్యముతో పోరిన మీ కృషికి నా అభినందనములు. దేశ స్వాతంత్ర్యమునకు పోరకపు ఆసువులు బాసిన వీరవర్యులు శాశ్వతకీర్తి గణించిరి. మనపైకి ఎత్తివచ్చిన జర్మనులను తుదముట్టించవలెను. శౌర్య సాహసములలోను యాంత్రిక నైపుణిలోను మనసేనలు మిన్న యనిపించుకొన్నవి. బియల్గరాడును పట్టుకొని యశస్సార్జించిన 89 వ పైనిక డివిజను ఖార్కావు యుద్ధములోను శత్రువినాశన సామర్థ్యమును ప్రకటించెను. ఈ డివిజనునను, ఖార్కావు విజయమునకు తోడ్పడ్డ 252 వ, 84 వ, 299 వ, 116 వ, 375 వ, 183 వ పదాతి పైనికుల డివిజనులనును, వాటి పేరు చిరతరముగా నుండుటకై, ఖార్కావు డివిజనులని నామకరణము చేయుటకు నిశ్చయించితిమి. మీనగారావ్, క్రూషెన్‌కిక్, షుమిలోవ్, గాగిన్ గార్ల కాల్బలములను కాజ్లావుగారి 33 వ తుపాకిదళము, కోల్బాగిన్ గారి 34 వ తుపాకిదళము, రాట్మిస్ట్రోవుగారి టాంకు దళములు, గ్రిమావు గారి విమానదళములు ప్రత్యేకముగా పేర్కొనదగినవి.

స్టాలినుగారి సందేశమును ప్రకటించుటకు ముందు సంతోషసూచకములగు ఘంటానినదములు దేశభక్తి పూరితమగు పాటలను స్టాలిను సందేశమును చదివిన తర్వాత యాస్థానంగలోని శ్రేలుదు ధ్వనులను మాస్కో రేడియో వినిపించెను.

రష్యనులు పండుగ చేసికొనుచున్నారు

విజయసూచకముగా రాత్రి 9 గంటలకు మాస్కోలో ఫిరంగిసుండ్లుక్రేలి ప్రభుత్వ భవనములుచుట్టు, నేత్రపర్వతముగా రంగులు రంగులుగా కాంతులు జెదజల్లినవి. దీపపు కాంతులు కనబడరానను నిషేధము రాత్రి రెండుగంటలవరకు గడువిలింపబడెను. కాంతుల వెల్లువలలో చీకటియనునది కనుపింపక పట్టపగలువలె నుండెను. ఖార్కావుకు శత్రువు ఎక్కువసేనను తెచ్చుచున్నాడు, తమ సేనలు పురోగమనము సాగించుట కష్టముగానున్నవి, అను వార్తలను విన్న పౌరజనులకు నేటివార్త సంతోషాశ్చర్యములు కలుగజేసెను.

ఖార్కావు చరిత్ర

యూక్రేను ముఖ్యపట్టణమగు కీవు తర్వాత, యూక్రేనులో ఖార్కావు పెద్దపట్టణ

(4 వ పేజి చూడుడు)

ఐ. సి. యస్. వుద్యోగి రాజీనామా

నాగపూర్, ఆగస్టు 20:—

బెంగాల్ చీఫ్ సెక్రటరీ జె. ఆర్. బ్లెయిర్ (ఐ. సి. ఎస్.) గారు ఇండియన్ సివిల్ సర్వీసునుంచి రాజీనామా ఇచ్చారు అని హితవాదపత్రిక వార్త. ఒకటి చెబుతోంది. 1914-12-18 తేదీన ఆయన ఇండియా వచ్చాడు. వచ్చేడిసెంబరులో రిటైరు అవవలసివుంది. గాని ఇప్పుడే రాజీనామా నిచ్చారు.

ఈయన రాజీనామాకు కారణం. ఇంగ్లండులోని తనబంధువు ఒకరికి జాబువ్రాసాడు బెంగాల్ పరిపాలనసంగూర్చి తన స్వాభిప్రాయాన్ని ఉదహరించాడట. అది సెన్సారు చేయబడి పై ఉద్యోగుల నోటీసు దాకా పోయింది. దాని ఫలితంగా బ్లెయిర్ గారు రాజీనామా నిచ్చవలసివచ్చింది. ఇదివరకు పంజాబు సివిల్ సర్వీసుకు చెందిన మూన్ గారిలాగానే శ్రీ బ్లెయిర్ గారు కూడా సర్వీసు వదలవలసివచ్చింది.

జెకోస్లావోకియా-రష్యా సంధి?

లండను, ఆగస్టు 23:—

జెకోస్లావోకియా అధ్యక్షుడు ఎడ్వర్డ్ బేన్సుగారు రష్యాతో 20 సం॥ సంధి చేసుకొనుటకై మాస్కోను వెళ్లి ప్రయత్నించుచున్నారని రష్యాలో 20 సం॥ సంధి చేసుకొనుటకై మాస్కోను వెళ్లి ప్రయత్నించుచున్నారని అనుటకు తగినట్టు ఆధారములు లేకపోయినను, లండను మాస్కో ప్రభుత్వాలమధ్య కొన్ని చర్చలు జరుగుచున్నవని వారి ప్రయాణం అవసరమయిందని తెలియుచున్నది.

ఫ్రాన్సు, బాల్కనుదండయాత్రలకు సేనానులు

క్విబెక్ సమావేశ నిర్ణయాలు

క్విబెక్, ఆగస్టు 23:—

క్విబెక్ సమావేశ నిర్ణయములనుగురించి అధికారులద్వారా ఈక్రింద సంగతులు తెలిసెను: "పడమటియూరోపులో ఫ్రాన్సుపైనగాని హాలెండు బెల్జియములపైనగాని లేదా నూరిటిపైనగాని దండయాత్ర కొనసాగించు సేనలకు ఒకబ్రిటిషుప్రముఖుడు సర్వసేనానిగా నియమించిరి. యూరోపు ఆగ్నేయభాగమున బాల్కనుదేశములపై దండెత్తు మిత్రసేనలకు అమెరికను ప్రముఖులను ఐసెన్‌హోవరుగారే సర్వసేనానిగా నుండవచ్చును.

స్టాలిను సంతృప్తిపడును

ఈదండయాత్రల మూలంగా స్టాలినుగారి రెండవరంగపుకోరిక ఫలమగును. వారు కోరినట్లు 60 జర్మను డివిజనులు రష్యాతూర్పు ప్రాంతపు బాల్కనుల పై పుడి మరలవలసివచ్చును. రష్యా సంతృప్తిపడును.

దండయాత్రకు సేనలు, రవాణా సాధనములు

ఫ్రాన్సు, హాలెండు, బెల్జియములలో విమానాలపైన అత్యధికమగు సేనను దింపుట, వెయ్యి నావలమీదుగా 20 లక్షలసేనను అన్నివిధ తీరములకు, ఆయేచోటుల కొస్తాలలో సేనలనుచేర్చుటకు ముందుగా అద్భుత రక్షణలను ఛేదించి విమానదాడులవల్ల ధ్వంసముచేయుట, ఈవిషయములు చర్చిలు రూజ్వెల్టుగార్లు చాలా వివరంగా చర్చచేసిరి.

జపానుపై యుద్ధము

చేసు చర్చిలు రూజ్వెల్టుగార్లు జపానుపై యుద్ధము జరుపుటను గూర్చి ఆలోచించిరి. జర్మనీపై సంయుక్త రాష్ట్రపూర్వాళోచిత కార్యక్రమము ప్రకారపట్లు విశదముగా కొనసాగించుటలో జపానుపై దండయాత్రలను అంతే శ్రద్ధతోనే కొనసాగించుటకు. అందుకు బలసినంత బలము వినియోగించుటకు. లోపము చెయ్యరు. చైనా విదేశాంగ మంత్రియగు సూంగు గారు జపానుపై యుద్ధమై క్విబెక్ సమావేశం చేసిన తీర్మానములను చాంగైషేక్ గారికి తెలుపగలరు. ఆస్ట్రేలియా ప్రతినిధియగు విలియం స్లాస్టోగారు ఆస్ట్రేలియాకూ ప్రధానియగు కర్టిన్‌గారికి వాటిని తెలియజేయుదురు."

కెనడాలోని ఆస్ట్రేలియా హైకమిషనరు అగు స్లాస్టోగారు క్విబెకు సమావేశంలో ఆస్ట్రేలియా ప్రతినిధిగా వ్యవహరింతురు. బహుశః క్విబెకుకు నేడు రాగలరు.

జపానుపై బాంబులు వేయుటకు చైనాకు విమానములు

బర్మాను జయించుటకు ముందుగానే జపానును బాంబులచేత ధ్వంసము చేయుట మిత్రమండలి ఉద్దేశ్యము కనుక అందుకుగాను చైనా అగ్నేయ భాగమునకు కొన్ని విమానములను పంటనే పంపుటకునిశ్చయమైనది. ఈ విమానములను వాటికిసంబంధించిన బలగమును ఆకాశమార్గముగానే పంపునట్లు రూజ్వెల్టుగారు సూంగుగారికి చెప్పిరి. పసిఫికులో జపానుపై దెబ్బకొట్టు విధానమును నిర్ధారణ చేయుటకు చర్చిలు రూజ్వెల్టు సూంగుగార్లు నేడు సమావేశమైనట్లు బ్రిటిషు ప్రచార శాఖామాత్యులను జెండెన్ బ్రాకన్ గారు పత్రికా విలేఖరులకు తెలిపెనిరి.

అమెరికా సంయుక్తరాష్ట్రముల వాణిజ్య శాఖామాత్యులను నాన్సీగారు క్విబెకు వచ్చుచేసిరి.

సమ్నర్ వెల్సుగారు రెచ్చటికి పోయిరి?

వాషింగ్టను, ఆగస్టు 24:—

అమెరికా సంయుక్తరాష్ట్రముల తాత్కాలిక విదేశాంగమంత్రియగు సమ్నర్ వెల్సుగారిని రూజ్వెల్టుగారు రష్యాకు పంపెదరని మధ్య అనుకొనిరి. కాని అట్టి తలంపు లేదని రూజ్వెల్టుగారు ప్రకటించిరి. సమ్నర్ వెల్సుగారు అమెరికా సంయుక్త రాష్ట్రములనుండి ఎచ్చటికో నేడు పయనమై పోయినట్లు తెలియుచున్నది. ఎక్కడికి పోయిరో తెలియదు.

యుద్ధంనుంచి తొలగుటకు ఇటలీ ప్రజల ఆతురత

లండను, ఆగస్టు 23:—

ఈయుద్ధమునుండి ఎంత త్వరితముగ బయటపడుదుమా యని ఇటాలియనుప్రజలు ఆతురపడుచున్నారు. ఇటలీని యుద్ధమునుండి తప్పించి, మిత్రమండలికిని జర్మనీకిని జరుగు భీకరపోరాటములకు ఇటలీని యుద్ధరంగము గాకుండ చేయుటకు బడాగ్లియోసేనాని ప్రయత్నించుచుండెనని ఇటాలియను పత్రికలు వ్రాయుచున్నవి.

ఇటలీ నడిగడ్డమీదకు, మిత్రసేనల దండయాత్రకు ముహూర్తము సమీపించినదనియు అది తప్పదనియు ఇటాలియను ప్రజలు తలంచుచుండిరని స్వీడనునందలి "ఎటిసి" అను వార్తాపత్రికకు రోమునగరమునందలి విలేఖరి తెలుపుచున్నారు.

సంధికొరకుగోలపెట్టుచున్న ఇటలీఉత్తర భాగమునందలి పట్టణములలోని కార్మికులను శాంతి పరచుటకు, బడాగ్లియో మంత్రివర్గము చాల ప్రయత్నించుచున్నది.

ఇటలీపై దండయాత్రా సన్నాహములనరించి, రాయిటరు ప్రత్యేక విలేఖరి ఇటులు తెలుపుచున్నాడు:—ఐరోపాఖండమును, హిట్లరు నిర్మించుకొనిన దుర్గమునొక్క దక్షిణభాగమును శిథిలపరచుటకు, ఉత్తర ఆఫ్రికాతీరము పొడుగునను, బ్రహ్మాండమగు మిత్రసైనికనివహములు, విమానములు, నౌకాదళములు సిద్ధముగ నున్నవి. ఇటలీ దక్షిణాగ్రమునుండి, ఫ్రాన్సు-స్పెయిను సరిహద్దులవరకును, వందలకొలది మైళ్లబొడుగుగల తీరమునం దెక్కడనైనను, ఏక్షణమునైనను మిత్రసేనలు తమ దండయాత్రను సాగింపవచ్చును. అపారమగు నీ మిత్రబలములు, అక్షదళముల సులభముగ మించియుత్తగలవు.

స్టాక్‌హోం, ఆగస్టు 23:—

రోమునగరాన్ని "అరక్షిత నగరం" గా ప్రకటించుటకుగాను, ఇటాలియను ప్రభాని బడాగ్లియో, హిట్లరుయొక్క అనుమతిని అర్థించినటుల బెర్నియందలి విలేఖరి ఇటలీ వార్తాపత్రికకు తెలియజేసెను.

కొలదిరోజులుగా రోమునగరం, పగలు రాత్రి అను భేదము లేకుండ, శత్రువిమానదాడుల హెచ్చరికలకు గురియగుచున్నదని జర్మనువార్తాసంఘము ప్రకటించెను. ఇటీవల శుక్రవారంరాత్రి ఒకమారు, శని వారం మధ్యాహ్నమొకమారు, ఆదివారంరాత్రి గూడా విమానదాడుల హెచ్చరికలు విని పించెను.

జూరిచ్, ఆగస్టు 23:—

సీలియను పరిబాసి, సీలియగుడ్డస్టీ గారితో కలసి, ఇటలియందలి అతివాదులను పాసిస్టులను చేర్చి, నాజీ పద్ధతులలో ఐరన్ గార్డు దళముల తయారుచేయుటకు ప్రయత్నించుచున్నారు. వీరు ధనయులు ప్రస్తుతం బర్లినునందున్నారు.

ఇటలీలో యుద్ధమును సాగించవలెనను వారిపై తీవ్రమగు చర్యలకు గడవగవలెనని, ఇటలీయందలి అయిదు రాజకీయపక్షముల వారు బడాగ్లియో మంత్రివర్గమునకు విజ్ఞప్తి నంపిరి. ఈ సందర్భమున జర్మను నాజీలతి బాదులకు ప్రోత్సాహ మొసగునందుటకుగాను, జర్మను ప్రభుత్వమునకు తీవ్రమగు అసమ్మతిని తెలియజేయవలెనని గూండ వీరు కోరిరి.

ఆర్జియర్స్, ఆగస్టు 23:—

మిత్రవిమానములు నేడు ఇటలీయందలి నాలుగ్నపట్టణమును కోట్రోన్ రైల్వే జంక్షనుపైనను బ్రహ్మాండమగుదాడిని సాగించెను. నాలుగ్నోయందును, అత్యధికమగునష్టము గల్గెనని ఇటాలియను అధికారులే ప్రకటించిరి.

ఇటీవల మిత్రవిమానములను ప్రతిఘటించుటకు జాలవిమానములు పైకెగుచున్నవి. కాని ఉత్తరపక్షములకు జరుగుచున్న పోరాటములలో జాలనష్టపడుచున్నవి. గత నాల్గుదినములలోను రణపోరాటములలో 114 శత్రువిమానములు నష్టమయ్యెను.

క్షామనిధి

ఆంధ్రపత్రికా కార్యాలయానికి వచ్చిన విరాళాల వివరం

మద్రాసు, ఆగస్టు 23:—

నేడు అందిన మొత్తములు

బందరులో వసూళ్లు శ్రీ భోగరాజు వెంకటరత్నంగారి ద్వారా—అడ్వకేటు శ్రీ పురాణం కృష్ణమూర్తి పంతులుగారు రూ 20 లు.	
తుమ్మలపల్లి వెంకటేశ్వరరావుగారు రూ 25 లు	
అ. భా. చరభాసంఘం ఆంధ్రశాఖోద్యోగులు 44-14-0	
హిందుస్థాను ఐడియలు ఇన్సురెన్సు ఉద్యోగులు రు. 17	106-14-0
పొన్నూరులో వసూళ్లు—పొన్నూరు బట్టలవర్తక సంఘంవారు శ్రీ ప్రగడకోటయ్యగారి ద్వారా రూ. 38-12-0	
చిల్లరవసూళ్లు 18- 0-0	56-12-0
టంగాల రంగన్నగారు కోట బొమ్మాళి(విశాఖపట్టంజిల్లా)	25- 0-0
రామినేని వెంకటసుబ్బయ్యగారు పుయ్యూరు ...	12- 8-0
భద్రాచలం తాలూకా లైతు సంఘం కార్యదర్శి సత్తిరాజు రామచంద్రరావుగారి ద్వారా ...	13-1-0
తిరుపతివసూళ్లు — శ్రీ యస్. వరదాచారిగారి ద్వారా ...	11-9-0
మధ్యప్రదేశగణాలలో తామాసబు జెయిలులోని డిటెన్యూలు శ్రీ కె. లింగరాజుగారి ద్వారా ...	10-0-0
ఉయ్యూరు మెను సహోపనిధి కార్యదర్శి ద్వారా ...	12-4-0
తలశిల సీతారామయ్యగారు జాగాయలంక (కృష్ణా) ...	1-0-0
పాలకొల్లు వసూళ్లు శ్రీ ఇలపకుర్తి శ్రీరామమూర్తిగారి ద్వారా	84-0-0
సాప్రతాపమల్ అమోలక్ చంద్ కంపెనీ, బెజవాడ	20-0-0
సా అమీచందు దేవిచందు అండు కంపెనీ బెజవాడ	11-0-0
సీతారాం జైన రటు స్టోర్సు బెజవాడ	10-0-0
లోగడ వచ్చిన మొత్తం రు.	6,006-11-8
వెరసి రు.	6,380-11-8

వరంగలు వర్తకులు శ్రీ చందా కాంతయ్యగారు 24 కేజుల నాలును పట్టించు తెలుపు యోగనివారణాధికారిగాను ఆంధ్రపత్రికా కార్యాలయమునకు పంపియున్నారు.

రష్యా సందేహములు

మూడురాజ్యాల సమావేశ మవసరము

రష్యనుపత్రిక సలహా

మాస్కో, ఆగస్టు 23:—

వార్ అండ్ వర్కింగుక్లాసు అనురష్యను పత్రిక యిట్లు సలహా యిచ్చుచున్నది:—

"యుద్ధానంతరం యూరోపు దేశములలో ఏర్పడు ప్రభుత్వములు రష్యా సోవియటు ప్రభుత్వముపట్ల శత్రుత్వము వైమనస్యము కలిగియుండునటి గా సంబంధమును రష్యా వాంఛించుచున్నది. ఇదేరష్యా అవలంబింపబోవు విదేశాంగ విధానం. జర్మను ఆక్రమణవల్ల లండనుకును ఇతరచోట్లకును యూరోపుదేశముల ప్రభుత్వములు పారిపోయి అక్కడ నెలకొనియున్నవి. వాటివల్ల బ్రిటను అమెరికా సంయుక్త రాష్ట్రము లవలంబించు పైఖరి, పైన తెలిసిన రష్యావిదేశాంగ విధానమునకు భిన్నముగా నున్నట్లనుమానింప వీలుకలిగినది. ఈ అనుమానములను తొలగించుటకుగాను బ్రిటను అమెరికా సంయుక్త రాష్ట్రములు రష్యా ప్రతినిధుల రావించవలెను. మూడు రాజ్యముల సమష్టి సమావేశము కుదుర్చవలెను. ఇందువల్ల యుద్ధానంతర సమస్యలను యుద్ధసమస్యలనుకూడా సమష్టిగా పరిష్కరించుటకు అవకాశమగుచుండును.

ఫిన్లండు సంధిసూచనలు

ట్రేడుయూనియన్ అధ్యక్షుని రాయబారం

లండను, ఆగస్టు 23:—

స్టాక్‌హోము నుండి డెయిలీమెయిలు విలేఖరి ఇటుల తెలుపుచున్నాడు:—

ఫిన్‌లాండు నందలి ట్రేడు యూనియను కాంగ్రెసు అధ్యక్షుడగు ఫుటీరీగారు గత శనివారము స్టాకుహోమునకు వచ్చెను. ఫిన్‌లాండు విడిగా మిత్రరాజ్యములతో సంధి గావించుకొనుటకు, ఫిన్నిషు ప్రభుత్వముతరపున నితడు కొన్ని సూచనలను తెచ్చెననియు, వానినితడు స్వీడనుతో ఇటటికివచ్చియున్న బ్రిటిషు ట్రాన్సుపోర్టు జనరలంబర్కర్సు యూనియన్ ఆఫ్ టింబర్ కార్యదర్శియగు ఆర్థరుడీకిన్ గారికి అందజేసెననియు స్టాక్‌హోంలం దందరు అనుకొనుచున్నారు. ఫిన్నిషుప్రభుత్వపు ఆమోదముతో దీనిని తానిచటకు వచ్చితినని ఫుటీరీగారు వ్యక్తముగ తెలుపుచున్నారు. విడిసంధి కాతగిన్ కింది ఆరుషరతులను సూచించినట్లు దెలియుచున్నది.

1. ఫిన్లండు 1940 సంవత్సరపు సంధి కంటె అనుకూలమగు షరతులు లభిస్తే అంగీకరిస్తుంది. అవసరమైతే కరేలియన్ భూసంధిలో కొంతభాగాన్ని వదలుకుంటుంది. కాని బిబర్గుమగాని, హాంగోనుగాని వదలుకోరు.

2. ఫిన్లండుయొక్క స్వాతంత్ర్యమును మన్నించుటకు రష్యా హామీచేయవలెను.

3. ఆహారధాన్యాలు, బొగ్గునూనె మొద

(2 వ పేజి చూడుడు)

మిక్కిలి లాభకరమైనది

బకింగ్‌హాం & కర్నాటిక్ కంపెనీ, లిమిటెడ్

వారిచే తయారుచేయబడిన

బి. 4992 చలవచేయని లాంగ్‌క్లాత్ (గుడ్డను) కొనుడు

చాల చౌక, ఎక్కువకాలము ఉండును. మర్యాదలకు ఇంటిలో అనేక యితర ప్రయోజనములకు పనికివచ్చును

ఇతరమార్కులలో చిల్లరధర గజము 10 అణాలు కంటే హెచ్చులేదు

సిలోన్ ఇండియాలో పల్లనకుకాదును అన్నిటికుండు కోరకను.

మీరు కొనేముందు గుడ్డపై ఈగుర్తు చూచుకొనండి

EDUCATIONAL

స్కూల్ ఆఫ్ ఆర్ట్సు అండ్ క్రాఫ్టు
మద్రాసు.

ఈ పాఠశాలకు దరఖాస్తులు చేరవలసిన తేదీ 1948 సం॥ ఆగస్టు 31 వ తేదీ వరకు పొడిగింపబడినది.

కావలెను

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

ఈ రైల్వే కంపెనీవారిచే నిర్వహింపబడుచున్న ఇండియన్ రిఫ్రెషుమెంటు రూములలో తాత్కాలికముగా పనిచేయుటకు నెలకు రు. 17/- ల జీతము పైన బ్రాహ్మణ వంటవాండ్రు కావలెను.

దరఖాస్తుదారులు తమ యోగ్యతాపత్రములతో 1948 సం॥ ఆగస్టు 31-వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు యీ దిగువ సంతకముచేసినవారి ఆఫీసువద్ద హాజరు కావలెను.

చీఫ్ కమ్మర్షియల్ మేనేజరు,
(రిఫ్రెషుమెంటు రూముల శాఖ)
ఎం. అండ్ ఎస్. ఎం రైల్వే, పి. టి. మద్రాస్.

కావలెను

1897 లో స్థాపింపబడి, తక్కువ ప్రీమియంతో, పొడిమియైన నిర్వహణం, ఖచ్చితమైన వ్యాజ్యరహితమునకు పేరుగాంచిన ఎంపైర్ ఆఫ్ ఇండియా లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్ తరపున జీతము, అలవెన్సులపైన జిల్లా ఆర్గనైజర్లు కావలెను.

వివరములకు:
బ్రాంచి సెక్రటరీ,
ఎంపైర్ ఆఫ్ ఇండియా లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,
19, రామస్వామి వీధి,
త్యాగరాయనగర్,
మద్రాసు.

నోటీసు

రవాణాలు ఏర్పాటు చేయుటలో రైల్వేలకు తోడ్పడుటకుగాను, మద్రాసు బయటనుంచి, అమ్మకానికిగాని స్వంతయుపయోగానికిగాని రైల్వేద్వారా వంటచెరకును తెప్పించుకొనువారు యీదిగువ వివరాలను 28-8-43 తేదీ లోపుగా, మద్రాసు కలెక్టరుగారికి తెలియజేయవలసియున్నది.

(1) పేరు, విలాసము.
(2) ఆగస్టు నెలలో తాను తెప్పించుకొన్న వాగన్ల మొత్తము.
(3) ప్రస్తుతము కాంట్రాక్టుల ప్రకారం, సెప్టెంబరుమాసములో అతనికి చేరవలసిన వాగన్ల మొత్తము.
(4) వాగనులు లోడింగు చేయబడు స్టేషనుల పేర్లు. ప్రతి స్టేషనులో దున్నిన వాగనులు లోడింగు చేయబడునది. ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, ఎస్. ఐ రైల్వే, విడివిడిగా తెలుపవలెను.
(5) తర్వాత నెలకు, ప్రతి నెలా 15-వ తేదీన, యిట్టి స్టేటుమెంటు పంపుకోవలెను.
(6) కలెక్టరుగారు కోరుచో, పదరు స్టేటుమెంటులను బలపర్చు కాంట్రాక్టులను కూడా పంపుకొనవలెను.
(7) ఈ స్టేటుమెంటులను పంపనిచో, తాము వాగనులను గాని రైల్వే అధికారులకు పెట్టుకొనిన అప్లికేషనులను రాకరింపబడును.

బహిష్కృత—సమీపబంధువైన కోడలు 'కుమారి' (రిజిస్టర్డు) గ్యారంటీగా, తనిచేయండు, యథాప్రకారంగా ఋతుప్రవర్తనను చేకూర్చును. సంతానవిరోధకపొడి వలదేస్తుంది. రూ. 3/-, పోస్టేజి 12 అ. వేరు. మొండి వ్యాధులకు ప్రత్యేకమందులు రు 5/-. అ.సా.అ. 12. వేరు.
Mrs. P. DEVEE, F. D. S., (M.A.)
Tollygunge, Calcutta.
స్థానము:—మార్కెట్ నం. 93 ఫ్రాంబజార్ రోడ్, మద్రాసు.

కుష్ఠు, బొల్లి వ్రణగేరా
మేహము చెవులు, కెన, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టరు) గోపాలపురం, తూర్పు గోదావరి జిల్లా.

నవామేహం, మేహ పొడలకు
పాలసుగంధిలేహ్యం
నవామేహము, మేహ పొడలు, మచ్చలు చర్మరోగములు, కీళ్లవాళ్వులు మొదలగు వాటిని అంతమొందించుటలో కడుప్రయోజనం. 20 మాత్రల డబ్బి రు 1-12-0. వి. పి. రు 0-9-0.
పి. శి. ఏ. అంకి శంపేసి,
ఆయుర్వేదసమాజం, పెద్దపల్లి, నెల్లూరుజిల్లా.

రోం అరక్షితనగరంగా అంగీకరింప వచ్చునాళి

(*)

యుద్ధంలో నైనా అమెరికా అధ్యక్ష ఎన్నిక జరగవలసిందే

రేమండ్ క్లైపర్ వ్యాసం

"రోం అరక్షిత నగరమని ఇటలీ ప్రకటించింది. ఒక్కక్షణం ఆలోచిస్తే ఇందులోని అక్షరాజ్యాల మాయ తెలిసిపోతుంది. దేమరుగా లొంగిపోవాలిఅంటే ఏమిటో ఇటలీకి బాగా తెలుసు. మిత్రరాజ్యాల మరతులన్నీ ఎరుగు ఇటలీ అస్త్రసన్యాసం చేసేదాకా మిత్రరాజ్యాలు పోరాటం ఆపేశిలేదు. ఎంతో మొరలిడినా రాజధాని నగరాన్ని ఆక్రమించాలిసిందే. 1940 మెరుపుదాడి అనంతరం బ్రిటిషువారు అడిగితేనే గాబోలు జర్మనులు తమ విమానదాడిని ఆపింది. అది వాళ్లకు హెచ్చు నష్టమని గోచరించినప్పుడే ఆపేశారు.

పోప్ పేకం రోంలో ఉన్నదని నెపంపై విమానదాడిని ఆపమని అంటున్నారు. పోప్ గనుక పక్ష వందమైళ్లు దూరాన ఉంటే వీరేమనేవారో తెలిసేది.

సర్వతో ముఖమైన యుద్ధంలో అరక్షిత నగరం అనే మాటేలేదు. ఒక్క ఆసుపత్రిని వదలవచ్చు. అంతేగాని శత్రుబలానికి హస్యమైన రాజధానీ నగరాన్ని వదలమంటే పాధ్యమా? రోం లోని ప్రభుత్వసేనలు సర్వంసహా ఖాళీ చేసి, పరిశ్రమలయాలను మూసేసి రోంద్వారా మిలిటరీ రహదారీరవాణాలు మూసేస్తే రోంపై బాంబులు వేసేది లేదన్నాం. అంటే రోంనుండి పూర్తిగా ఇటాలియన్లు ఉపసంహరించుకోవాలనే.

ఇటలీ కోరికేమిటో తెలిసిపోయింది. దేమరుగా లొంగటానికి ఇష్టంలేక కొట్టిదార్లనలంబించదలచింది. పూర్తిగా యుద్ధం నుంచి కోలగిపోయి తటస్థంగా ఉండాలని ఇచ్చు. అది జర్మనీకి సుముఖం. అల్లాజరిగితే ఇటలీముంచి జర్మనీపై దాడికి అవకాశం ఉండదు.

అల్లాంటి తాటస్థ్యపుపోకడలేమీ సాగవు. ముస్సోలినీ పతనం నాటినుంచి మాయపన్నాగాలతో మనల నెదిర్చి మాస్తున్నారు. బోడాగ్లియో ప్రభుత్వం వైఖరి ఏ మాత్రం పాతపద్ధతి మార్చేట్లుగా లేదు. పైగా అక్షరాజ్యాలకు వీలైనంత సహాయం చేసేట్లుగానే కనిపిస్తోంది. ఫ్లారెన్సులాంటి పట్నాలను మిలిటరీప్రాముఖ్యం లేనందువల్ల వదిలేస్తున్నా రోంపై జరిగిన రెండు విమాన దాడులలో ప్రార్థనాలయాలకు, మత సంస్థలకు నెత్తబతలకుండా చాల శ్రద్ధ చూపబడింది. మిలిటరీ లక్ష్యాలకు దూరంగానే ఉండటంవల్ల పోప్ భద్రంగానే ఉండగలడు.

అమెరికా అధ్యక్షుని ఎన్నిక

1944 నవంబరు 7-వ తేదీన అమెరికా అధ్యక్ష ఉపాధ్యక్షుల ఎన్నికలు జరుగుతాయి. ఇప్పటివద్దతి ప్రభుత్వం స్థాపించి 150 ఏండ్లయింది. అప్పటినుంచీ కూడా ప్రతి నాలుగేళ్లకూ ఒకసారి ఈ ఎన్నిక జరుగుతోంది. ప్రతి ఎన్నికకుముందు ఎలెక్షను దురూరం ప్రచండంగా లేగుతూ ఉంటుంది. ఆయాపార్టీలవాళ్లు ఓటర్లకు గంభీరంగా ఉపన్యాసాలిస్తూ ఉంటారు. శాంతిసెనాని యుద్ధం జరుగుతూఉన్నా ఈ ఎన్నిక జరగటం తప్పని సరి అయిపోయింది. యుద్ధం ఆగకపోయినా జరుగుతూవున్నా ఎన్నిక జరిగి తీరాల్సిందే.

1864 లో అమెరికా యుద్ధంలో కొట్టుమిట్టులాడుతోంది. పారయుద్ధంలో రక్తపాతం విపరీతంగా జరిగింది. అమెరికా చరిత్రలో అది ఒకవిషమఘట్టం. అల్లాంటి పరిస్థితులలోకూడా ఎన్నిక ఆపలేదు. అదటానికి అమెరికా రాజ్యాంగ శాసనం అంగీకరించదు. అదివారికి శిరోధార్యం. యుద్ధం దారి యుద్ధందే ఎలెక్షనుదారి ఎలెక్షనుదే 1918 లోకూడా అల్లాగే జరిగింది. మళ్లీ అమెరికా యుద్ధంలో మునిగి తేలుతూ ఉండగా అధ్యక్షునిఎన్నిక సంప్రాప్తించింది. ఈ ఎన్నికల సందర్భంలో ఉద్రేకాలు ఆకాశాన్నంటి అమెరికాలో విభేదాలు చెలరేగి, మిత్రరాజ్యాల ఆయుధాగార మనదగ్గ అమెరికా బలహీనమై పోతుందేమోనని కొందరి మిత్రులశంక. అల్లా భయపడటానికి అవకాశం లేదు. ఎన్నికల్లో ఎంతగాలి దుమారం రేగినా యుద్ధయత్నాల్లో అమెరికనులు వెనుకపడతారన్నమాట అబద్ధం. వారి కష్టసుఖాలు తెలుపుకొనేందు కిది చక్కని అవసరం. ఈ దశా ఎన్నిక సంప్రదాయంగా వస్తున్న ఎన్నికలన్నిటికీ మిన్న. రిపబ్లికన్ గాని, డెమాక్రటిక్ గాని యుద్ధాన్ని నడపడానికి సాగించి జయాన్ని వరించటానికి బద్ధకంకణం లయ్యారు. ఇక యుద్ధానంతర కార్యక్రమాలపంతోకూడా దీనికి ఏకీభావంగా ఉన్నవారితోంది ఈ ఎన్నికల్లో ఏ పార్టీ నిస్తుందన్నది ప్రశ్నకాదేకాదు. ఏ పార్టీ శత్రువును త్వరగా దెబ్బతియ్యటానికి బాగా పనిచెయ్యగలదు అని ఎన్నికలే పోటీయాక, రెండు పక్షాలు గూడా కలసి దేశక్షేమానికి, సర్వప్రజాశ్రేయానికి కృషి చేస్తాయి.

కిస్కా ఆక్రమణ ప్రాముఖ్యత

జపానుకు బాట తయారైనది

లండన్ (అట్యాషియనుదీవులు) ఆగస్టు 21:—

ఉత్తర పసిఫికు యుద్ధచర్యల ప్రధానాధికారి వైస్ అడ్మిరలు థామస్ జి. కిన్కైడ్ గారి వారాళ యిట్లు చెప్పిరి:—

ఎట్టి ప్రతిఘటనం లేకుండా మనము కిస్కాను తిరిగి ఆక్రమించగల్గిన కారణమున జపాన్ పోరాటికి మనకు ఉత్తరమునుండి బాట తయారైనదని అనవచ్చును. వైమానికనౌకాస్థావరాలు మనవశమున వరుసగా నుండుటవల్ల టోకియోకుగల మార్గములో మూడింట రెండుభాగాలందు మనసౌకర్యానికి యిపుడు మంచి రక్షణ యుండును.

రాత్రిపూటను నుంచుచేత కంద్లు కనపడకుండినప్పుడుమనూ కిస్కానుండి జపాన్ వారు తమ సేనలను వాటలలో ఖాళీ చేశారు. అట్టివాటలను కొన్నిటిని మనవిమానాలు ముంచగల్గెను. కిస్కాదీవిలో నుండి పట్టు అంచనా వేయబడిన 8500 జపాను సైనికులలో ఎక్కువమంది మనబాంబులకు గురి అయిరి. గత ఆగస్టునుండి కిస్కాదీవిమీద 50500000 పౌనులబాంబులు మనవిమానాలు పడవేశెను.

న్యూయార్కు పత్రిక విమర్శ

ఆక్రమిత ప్రదేశములలో తమ స్థానాలు రక్షించుకొనుట కష్టమగునని ఎంచి యుద్ధసారథులు కిస్కావంటి ముఖ్య స్థలములు కదిలివేయ నిశ్చయించి దానిని పూర్తిచేశారు. మొండిపట్టుతో తమ స్థానాలను శాశ్వతముగా పట్టుకొను పద్ధతి బదులు యిపుడు జపానువారు మిత్రదేశాల బలము గుర్తించి యీవిధముగా ప్రవర్తిస్తున్నట్టు కనుపడుచున్నది. త్వరలో మిత్రదేశాలు పెద్దయెత్తున విజృంభించునపుడు ఆ దేశాల బలము జపానీయులకు తెలియగలదు. దక్షిణ పసిఫికులో కూడా న్యూగినీనుండి పిలిప్పైన్సు, మలయావరకు జపానుకు గల దీవులు కూడా త్వరలో ఒక్కొక్కటిగా మిత్రరాజులు గుర్తుచున్నది అని న్యూయార్కు ట్రిబ్యూను పత్రిక వ్రాసెను.

బ్రిటిషు సామ్రాజ్యంలో సిపాయిల వలస

బ్రిటిషు కార్మికసంస్థ ప్రకటన

లండన్, ఆగస్టు 23:—

బ్రిటిషు సామ్రాజ్యమునందు యుద్ధానంతరం సిపాయిలకు వలసయుండు యేర్పాటులు చేసి తన సరుపాయాలూపంగి బ్రిటిషు ప్రభుత్వమువారు ప్రోత్సాహం చేయుదురని బ్రిటిషు యూనియను కాంగ్రెసు కార్యవర్గం వారు ప్రకటించిరి. ఈ కాంగ్రెసు సభ సెప్టెంబరు 6 వ తేదీన జరుగనున్నది. 1935 సం॥ నవీనవాదభేదాలు లేదు యూనియను కాంగ్రెసు ప్రతినిధులు సాధించిన నిర్ణయమునకు యిది అనుగుణ్యంగా నుందని తెలుపుచున్నారు.

వెస్టియాలో జర్మనుల కుట్ర

బెర్లిన్, ఆగస్టు 22:—

వెస్టియాలో అనుమతిలేకుండా నివసించుచున్న జర్మనులను పట్టుకొన్నచో రూ 1000 (టాలర్సు-నాణెము) బహుమతి యిస్తుంది ప్రభుత్వమువారు ప్రకటించిరి. బ్రిటిషు అధికారులగూడా అట్టిచర్యకు పూనుచున్నారు. కొద్దిమంది జర్మనులు దక్షిణాఫ్రికాయందు నివసించి క్వాషుకాయిసు అను జాతివారిని ప్రభుత్వంపై తిరుగుబాటు చేయు ప్రోత్సహించుచున్నారని తెలియుచున్నది ఈజాతి నాయకుడను వరుగూడా జర్మనుల ప్రోత్సాహాన్ని ప్రభుత్వంపై తిరుగుబాటుచేసి, యిటీవల రాజీమాటలకై తన తమ్ముని పంపెను.

బెంగాలులో క్షామము

క్షామనివారణ సంఘనిర్మాణానికి ప్రభుత్వ ఉత్తరువు

చర్చిలుకు కలకత్తామేయరు కేబిలు

కలకత్తా, ఆగస్టు 23:—

అన్నంలేక సొమ్మసిల్లి పోయినవారు 34 గురు నేడు కలకత్తా ఆసుపత్రులలో చేర్చుకొనబడిరి. ఒక ఆసుపత్రిలో యిది వరకు చేర్చుకొన్నవారిలో 7 గురు నేడు మరణించిరి. 48 గురిని ఆసుపత్రినుండి పంపివేసిరి.

చర్చిల్ రూజువెల్టులకు కలకత్తామేయరు తంతి

కలకత్తా మేయరగు సత్యన్ బ్రహ్మచారి చర్చిలు, ప్రెసిడెంటు రూజువెల్టు గారలకు నేడు ఈక్రింది కేబిలు పంపిరి:—

ఆహారపదార్థముల కొరత యేర్పడుటచేత, కలకత్తానగరమునందును బెంగాలు రాష్ట్రములోను ప్రజలు దురవస్థలపాలగుచున్నారు. ప్రజల జవసత్వము అడిగిపోవుచున్నవి. అనేకులు మరణించుచున్నారు. అమెరికా ఆస్ట్రేలియా మున్నగు దేశములనుండి వెంటనే ఆహారధాన్యములు పంపుటకేర్పాట్లు చేయవలెనని అన్నములేక మాడుచున్న మానవుల పక్షమున మిమ్ములను వేడుచున్నాను.

బెంగాలు ప్రభుత్వమువారి ఉత్తరువు

సమయి లేకపోవుటచేతను ధరలు విపరీతముగా నుండుటచేతను ఆహారధాన్యములు అందక ప్రజలు అవస్థపడుచున్న ప్రదేశములన్నిటిలోను క్షామనివారణ సంఘములు నేర్పరుపవలసినదని బెంగాలు ప్రభుత్వమువారు ఉత్తరువు గావించినట్లు తెలియుచున్నది. ఇట్టి ప్రాంతములలో పంటనే సహాయము చేయుటత్యవసరమనియు, ఇతర పనులను కట్టిపెట్టి ఈ పనికి పూనుకొనవలెననియు ప్రభుత్వమువారు తెలియజేసిరి.

అధికారులు వంటశాలల నేర్పరిచి అర్హులనువారికి గంజిపోయుదురు. ఇందుకు ప్రభుత్వమువారు ద్రవ్యము నొసంగెదరు. గ్రామస్థులనుండి ధాన్యము పుచ్చుకొనవలెననియు, తగినంత ధాన్యము తమకు లభింపనిచో వర్తకులనుండి కొనవలెననియు, గ్రామస్థులు ధాన్యము దాచకుండ జాగ్రత్త వహింపవలెననియు అధికారులకు ఉత్తరువులు గావింపబడినవి.

త్వరతో స్థాలము వారి ఆక్రమణ జరుగును

పసిఫికుదీవులలో ముఖ్య నిరోధము తొలగెను

లండన్, ఆగస్టు 23:—

పైమతి పసిఫికు మిత్రమండలి కేంద్రమునుండి రాయిటరు విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

న్యూగినీయందు పాలయువా విమానాశ్రయమును కాపాడుచున్న కొండ ప్రదేశమును ఖుత్రసేనలు వశపరచుకొని పారిపోవుచున్న జపానుసేనలను వెంటాడుచున్నవి. ఇక పాలయువా ఆక్రమణ త్వరలో జరుగనున్నది.

ఆస్ట్రేలియా అడవిసేనలు జపానుసేనలను పాలయువా రక్షణస్థానములనుండి తరిమివేయుచున్నవి. ఇప్పుడాక్రమించిన కొండ 1200 అడుగులఎత్తు. కెన్నెడీ క్రాసింగునకు దక్షిణ పల్లపు ప్రదేశాన్నంతా కాపాడగలదు.

పైమతి పసిఫికునందు మాకార్థరుగారి యుద్ధరంగం 700 మైళ్లపొడవున్నది. వీనిలో కూర్చుకొనను న్యూజార్జియా దీవిలో జపానువారిని పూర్తిగ తుడిచివేయుటకుగల ముఖ్య నిరోధం తొలగిపోయినది. దక్షిణంనుండి అమెరికా సేనలగూడ ముందుకుపోయి జపానుసేనలను చుట్టవేయుచున్నవి.

ముందానుండి అమెరికను సేనలసేనలు ముందుకు వైరోలోహార్బరు నైపుణకు పోతున్నపుడు చేరవమైలు దూరమునందున్న బొంగాయిదీవినుండి శత్రుఫిరంగులు కొంత అల్లరిచేయుచుండెను. దీనిదక్షిణమునున్న శత్రుఫిరంగులు యిపుడు వశపరచుకొనబడెను.

కిస్కా ఆక్రమణ

కిస్కా ప్రాంతాలందలి శత్రుస్థానముల ఆక్రమణను అమెరికాసేనలు కనడాసేనలు కొనసాగించుచున్నవి.

కిస్కాకు 20 మైళ్ల దూరమునందున్న పెనుబాదీవియందు సేనలు ప్రవేశించినవి జపానీయుల నిరోధమేలేదు. మూడు చిన్న జపాను యుద్ధనౌకలు బొంబుదాడిలో కిస్కాలోపలో అగుపడినవి.

అ. భా. విద్యాసమాజేశం

జబల్పూర్, ఆగస్టు 23:—

అ. భా. 19 వ విద్యాసమాజేశం జబల్పూర్‌లో డిసెంబరు 27 మొ॥ 30 తేదీల వరకు జరుగుతుంది.

ఇండియా సింహళ సంబంధములు

సమస్యాపరిష్కారము సాధ్యము

ఎమ్. ఎస్. ఆనేగారి ప్రకటన

కొలంబో, ఆగస్టు 23:—

కొలంబోలో సంపన్నులు నివసించుపేటయగు 'సీనమన్ గార్డెన్స్' నందలి నూతన గృహమునకు చేరగానే ఆనేగారు పత్రికా ప్రతినిధులతో ముచ్చటించుచు ఇండియా-సింహళ వ్యవహారములకు సంబంధించిన వివరములను చర్చింప నిరాకరించిరి. వినను ఆయన యిట్లు చెప్పెను:—

రెండుదేశముల క్షేమలాభములు పరస్పర విరుద్ధమైనవని నేను తలపను. ప్రస్తుము భిన్నభిన్నములుగా నగపడు సమస్యలు కలక్రమేణ పరిష్కారయోగ్యములగును. భారతదేశ నాయకులును సింహళనాయకులును నాకు తోడ్పడుచో రెండుదేశముల వారు పరస్పరము భేదించుటకు ఎక్కువ కారణముండదనియు, రెంటియొక్క క్షేమలాభములకుగాను సమష్టిగానొక విధానము తయారుచేసి కొనగలుగు సమయము వచ్చునని యు తలచుచున్నాను."

ఇండియా ప్రభుత్వమునకును సింహళ ప్రభుత్వమునకును సంబంధించిన అన్ని వ్యవహారములను తాను చూచు చుండునని యును, కాండీ యందలి ఇండియా ప్రభుత్వ ఏజంటు రాజగోపాలన్ ఐ. సి. యస్. గారు తన క్రింద పనిచేయుననియు ఆనేగారు చెప్పిరి. తన ఉద్యోగమునకు కాలపరిమితి యేర్పడుపక పోయినను యిట్టి ఉద్యోగస్థులు మూడుసంవత్సరములవరకు నుండుదురని ఆయన చెప్పెను.

ఆనేగారితో ఆయన కార్యదర్శి వి. విశ్వనాథం ఐ. సి. ఎస్ గారు గూడ వచ్చిరి.

భారతీయులకు ఆనేగారి సందేశము

మధుర, ఆగస్టు 23:—

తన కార్యదర్శియగు విశ్వనాథంగారితో సహా గనుస్కాండీనుండి సింహళము బయలుదేరినట్లు సమయమున శ్రీ ఎమ్. ఎస్. ఆనేగారు పత్రికా ప్రతినిధులద్వారా ఈ క్రింది సందేశ మొసంగిరి:—

నా రాయబారము విజయవంతము కావలెనని కోరిన నా దేశస్థులకు కృతజ్ఞుడను. సింహళ, భారతదేశములకు సంపూర్ణముగా అనుకూలభావ కేర్పడినప్పుడే రెండు దేశములు అభివృద్ధియ అవకాశ ముండును. ఇందుకు రెండుదేశముల వాయకులు ప్రయత్నింతురని ఆశించుచున్నాను.

సింహళము బయలుదేరి వెళ్లుటకు పూర్వము ఆనేగారు రామేశ్వర దేవాలయమునకు వెళ్లి స్వామివారి దర్శనము చేసిరి.

రాజమహేంద్రవరమునుంచి విడుదల

బాలఘాట్, ఆగస్టు 21:—

కుమారి మైత్రా మరి పదిమందిని రాజమహేంద్రవరమునుంచి వదిలేశారు. వీరందర్నీ భా. ర. 129 నిబంధన ననుసరించి గతిసాలు ఆగస్టు 7 వ తేదిన అరెస్టుచేశారు.

శ్రీ గోరుగంతుల బ్రహ్మానందరావుగారి విడుదల

బళ్లారి, ఆగస్టు 23:—

23-8-43 తేదీని దుళ్లగ్రామస్థులయిన శ్రీ బ్రహ్మానందరావుగారు తమ ఆరునెలల శిక్షాకాలము పూర్తిఅయినమీదట నేడు ఆలిపురం జైలునుంచి విడుదలయిరి. వీరి ఆరోగ్యము సరిగాలేనందున వెంటనే తమ స్వగ్రామమునకు బయలుదేరి వెళ్లిరి.

(స్వ. చి.)

ఫిన్లండు సంధిసూచనలు

(1 వ పేజి తరువాయి)

లను వానిని సప్లయిచేయుటకు మిత్రరాజ్యాలు హామీచేయవలెను.

4. లాప్ లాండ్‌లోనుంచి జర్మనుసేనల వెడలగొట్టుటకు రష్యాకు ఫిన్లండు తోడ్పడగలు.

5. అవసరమైతే ఫిన్నిషు ఆర్థికమంత్రియగు వయాన్ టానరుగారిని ఆ పదవినుండి తొలగించుకుంటుంది.

6. ఫిన్లండుయొక్క భవిష్యత్తును అట్లాంటిక్ ప్రకటనయందలి సిద్ధాంతముల ననుసరించి నిర్ణయించుటకు బ్రిటను అమెరికాలు హామీచేయవలెను.

రీకిస్ గారు ఫిన్నిషు ప్రతినిధులతో సంధి మరతుల మాట్లాడుట తనకేమాత్రం ఇష్టం లేదని ఫుటీకీగారికి ప్రత్యుత్తర మొసగెనని తెలియుచున్నది.

ఫుటీకి గారిసూచనలు ఫిన్నిషు ప్రభుత్వపు ఆమోదముతో గావింపబడినదిగాదని గూడ అనుకొనుచున్నారు.

రీకిస్ గారి కిట్టిసూచన లందజేయబడిన విషయము గ్రహింపబడలేదనియు, అవిధంగా సంధిమరతుల నందుకోడానికి బ్రిటిషుప్రభుత్వం రీకిస్ గారి కధికార మొసగియుండలేదనియూ రాయిటరు రాజకీయవిలేఖరికి తెలియజేసెను.

దేవాలయ పరిశుభ్రతకు

శుభ్రతకు దైవత్వమునకు దగ్గర సంబంధము కలదు. ఆచారనియమములలో శుభ్రముగా స్నానము చేయుటకు మనము పరిశుభ్రమైన సబ్బునే వాడవలెను. సబ్బులో యేదో యుండవచ్చును. కాని గోద్రేజియొక్క అన్ని టాయిలెట్సుకు వలెనే గోద్రేజ్ చందనసబ్బులో గూడ స్వచ్ఛమయిన, సేంద్రియ, మూలికా తైలములు, ఎస్సెన్సులు, ఛాంపూలుగూడ వాడబడినవి. వీటివలను ఇంతకుముందున్న కలియలేదు. గోద్రేజ్ చందనపు సబ్బు, స్వచ్ఛమైన మైసూరు చందనతైలముతో తయారుచేయబడినది. అది చాయనిగిల్పు, చల్లని మనోహరమగు సుగంధపరిమళ మనుసరుచు పుట్టించును. మీగడవంటి యీ మూలికా తైలములు నరుసు రోమకూపములను శుభ్రపర్చి, చర్మమును మొహమల్‌వలె సున్నితముగా జేయును. చల్లదనము చేకూర్చును. గోద్రేజ్ వెజిటబుల్ చందనసబ్బురంటి స్నానములకు మంచిది వేరేకలదా యని మనలో మనకు ప్రశ్నించుకొని నిష్పక్షపాతముగా సమీక్షించుకొనవచ్చును. ఎందుచల్ల నగగ, శరీరమే దేవునియొక్క ఆలయము.

Godrej Sandal
Shavi brand
గోద్రేజ్ చందన
టాయిలెట్ సబ్బులు
గోద్రేజ్ సోప్సు, లిమిటెడ్., బొంబాయి (బి. ఆర్ ఎస్ స్ట్రీట్.)

గోద్రేజ్ టాయిలెట్ సబ్బులయొక్క సరసమైన బిల్లరధరలు

నం. 1	ఒక బిల్ల	రు. 0-9-0	ఫ్యాన్సీ లక్సరీ సెట్టు	3 బిల్లలు	రు. 0-8-0
నం. 2	,,	రు. 0-6-6			
బ్రిల్లియంటైన్					
చందనం	,,	రు. 0-6-0	చెలంగి రౌండు	1 రౌండు	రు. 0-5-0

కర్టసీలు, అక్రూయ్, ఈ పెర్ఫిటల్ సున్న పనులుచేయుటకు పట్టణములలో పెలలు కొంటెము చెప్పుగానుండును.

ప్యాసింగ్ షో

సిగరెట్లు మంచి టానిక్కు. అవి అలసిన నరాలను త్వరలో ఉపశమింపజేసి, హాయిని గల్గించి, ఆరోగ్యాన్ని వృద్ధిచేయును. ప్యాసింగ్‌షోవల్ల మీరు యెక్కువ ఆనందం అనుభవించగలరు.

10 సిగరెట్లు 2½ అణాలు.

నాణ్యమైన ఆకు, ఆధునికమైన యంత్రాలు, పదునుచేయుటకు నిపుణులైన పనివారు, ఆరోగ్యశాస్త్రాను గుణ్యముగా తయారింపు యిదన్నీ కలిసి ప్యాసింగ్ షో వాడువారికి ఆరోగ్యము ఆనందము చేకూర్చును.

PSC/79

నాడకుల సమ్మేళనంగు అవసరం లేదు

కార్మికులు వర్తకసంఘంవారి విజ్ఞాపన

పాలకొండలో బియ్యానికి ఇబ్బంది

(మా విలేఖరుల వద్దనుండి)

కాకినాడ, ఆగస్టు 20:— [illegible] సమ్మేళనంగు లెక్కల [illegible] యింకా నిర్ణయము [illegible]పడదు. ఇక్కడి బియ్యానికి [illegible] కాలాకు అప్కాట్లు రు 21-4-0, [illegible] కాటుకలు 22-4-0, కిచిడి 23-4-0 ధర నిర్ణయం చేయబడింది. ఆ ప్రకారం [illegible]కులు అమ్ముచున్నారు, కాని సరుకు భాగులేదని చెప్పడంలో అతిశయోక్తి యేమీ లేదు. మిల్లులు యథాప్రకారం పనిచేస్తున్నాయి. మిల్లువారు చిల్లరగా బియ్యం అమ్ముకొనే లైసెన్సుదారులకు బస్తా రు 20-9-0 చొ॥ లైసెన్సు లేని వారికి రు 20-13-0 చొ॥ అమ్ముచున్నారు. దీని ఫలన మార్కెటు కొంత యిబ్బంది ఏర్పడింది.

కాకినాడ జనరలు మర్చెంట్సు అసోసియేషనువారు కలెక్టరుకు పంపిన విజ్ఞాపనలో యీ బిల్లులో ధాన్యం యిక్కడ ఆహారధాన్యములకు కొరత లేనందున యిక్కడి రేషనింగు ప్రాంతములు పరిచయలేని అగత్యము లేదనియు, ముఖ్యమైన ఆహారవస్తువులకు టోకుధరలు నిర్ణయించిన చాలుననియు, ఒకవేళ రేషనింగు పెట్టేపందర్భములో నిర్ణయించిన ధర ప్రకారం ధాన్యాలు అపరాలు కొనుక్కొని లైసెన్సుపొందిన చిల్లరవర్తకులందరకు సరఫరా చేయుటకు టోకు వర్తకులందరికి లైసెన్సులనిచ్చిన ప్రజలందరికి ఎక్కడికక్కడికి సరకు అందుబాటులోనుండి యిబ్బంది పడకుండ నుండగలరనియు ప్రాసిరి.

స్టాండర్డు క్లాత్

ఈనెల 11 తేదీనుంచి కాకినాడలో లైసెన్సుపొందిన శ్రీ వంకాయల లింగరాజు కృష్ణమూర్తి నాగభూషణం, శ్రీ కాళాశెట్టి కృష్ణమూర్తి గార్లు స్టాండర్డు మిల్లునుండి అమ్ముచున్నారు. రోజుకి దాదాపాయిరా రూ. 1000 లకు అమ్మకమవుతూంది. 10 గజాల థోవతులు, 27 అంగుళాలు 35 అంగుళాలు వెడల్పుగల పర్టింగు మాత్రమే ప్రస్తుతము వచ్చినవి.

పాలకొండలో బియ్యానికి ఇబ్బంది

పాలకొండ, ఆగస్టు 21:— [illegible] దినము పాలకొండ కేంద్రములో యున్న శ్రీ పార్వతీపురము సబుకలక్టరు వారిదర్శన సమయం రెండు వేలమంది పౌరులు వెళ్లి, బియ్యముదొరకుట కష్టముగా నున్నదనియు, యిటుపై పంటవరకు బియ్యము లభించుటకు అవకాశములు లేవనియు, మున్నగు యిబ్బందులను తెలిపిరి. అందుపై, నేను యిచ్చటనుండి తీసుకొని వెళ్లినది 280 గరిసెల ధాన్యమనియు యీసమస్యవలన మీకు పట్టి యిక్కట్లు లేక సరఫరాచేయబడుటకు ప్రయత్నములు గావింతుననియు సమాధానపరచి పంపిరి. యీవిషయమై శ్రీ కలక్టరుగారితో సత్యాగ్రహి. శ్రీ లింగం నారాయణరావు, కె. సత్యనారాయణ పట్నాయకు, బి. రామమూర్తినాయుడు గార్లు మాటలాడిరి.

నాకో రబ్బర్‌వర్క్సు, కోయంబత్తూరు.

(రైల్వేలకు, యితర పరిశ్రామిక సంస్థలకు, అన్నిరకముల రబ్బరు మరియు యెబోనైట్ సామానులను సరఫరా చేయువారు.)

రేడియేటర్ హోసులు-అన్ని సైజులు-హారక్ బల్బులు, యిండస్ట్రియల్ & యెలెక్ట్రికియనుల చేతితొడుగులు, సర్జికల్ చేతితొడుగులు, యెనీమా, సైత్ స్కోపు ట్యూబింగులు, గ్యాస్కెటులు, అన్నిసైజులు, అన్నిరకముల యెబోనైట్ సామానులు. ఇతర వివరములకు వ్రాసి కనుగొనవచ్చును.

ఉ చి త ము! ఉ చి త ము!!

ప్రశస్తమైన లివర్ రిస్టువాచీలు స్విట్జర్లాండులో తయారైనవి.

10 సంవత్సరములు గ్యారంటీ.

రు. 1000 లు పందెము అద్భుత పరిశోధన

మ్యాజిక్ ఉంగరం

ఈ ఉంగరం మ్యాజిక్, మెస్మరిజం వల్ల తయారుచేయబడినది. దీనిని ధరించినవారు ఎటువంటి అసాధ్యకార్యము నైన సునాయాసంగా సాధించగలరు. అది రెయిటువంటి గండం నుండైనా తప్పిస్తుంది. దుష్టగ్రహాల బారినుండి తప్పిస్తుంది. విరోధుల్ని సైతం మిత్రులుగా చేస్తుంది. ప్రేమ, వ్యాజ్యం, ఉద్యోగాలలో జయం. పుష్కలంగా ధనాన్ని ఆర్జిస్తారు. జేబులో యిది కేవలం అంగరక్ష.

వెల రు. 1-15-0. ప్యాకింగు, పోస్టేజీలకు రు. 0-13-0 లు అధికం.

రు. 5-0-0 లకు. 3 రు. 18-0-0 లకు. 12

ఈ ఉంగరాన్ని అందరు కొనేటందుకుగాను మా యేజంట్లకు ఒక నిజమైన చేతిగడియారాన్ని ఉచితంగా యివ్వ నిశ్చయించుకుంటిమి. ఈ గడియారం అందంగా నుండును. 10 సం॥లు గ్యారంటీ యివ్వబడును.

ఒకటి లేక రెండు ఉంగరాలు కొనువారికి పోస్టేజి ఖర్చులు రు. 0-13-0. అధికము. మూడుఉంగరాలు కొనువారికి పోస్టేజి ఉచితము.

మా ఏజెంట్లను ప్రోత్సహించుటకుగాను యీ గడియారాన్ని బహుమతిగా యిస్తున్నాము. గ్యారంటీ చేయబడిన కాలంలో నిలిచిపోయినచో ఉచితంగా, మా స్వంత బాధ్యతపైన బాగుచేయించెదము. E (2-85)

EASTERN ARTS ACADEMY,
A. NO. 233, LAHORE.

వేంకటేశ్వరఆయుర్వేదనిలయం

చింతలూరు. ఆలమూరు పోస్టు. తూ॥గోదావరి

శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు లభించును.

ఆంధ్రదేశమందుగల ముఖ్యపట్టణములలో 30 బ్రాంచి ఆఫీసులుగలవు. కేటాగు ఉచితము.

సంపాదకీయ లేఖ :

కాగితపు పరిశ్రమ

ఆంధ్రపత్రికా సంపాదకులకు,

అయ్యా!

ఇప్పుడు కాగితం కరువు అపరిమితంగా వుంది. స్కూలు కాలేజీలు తెరిచిన తరువాత మరి యెక్కువైదంటే ఆశ్చర్యమేమీ లేదు. కాగితపరిశ్రమ లక్కడక్కడ వున్న [illegible], వ్యాపారపద్ధతులపై పరిశ్రమలు [illegible] చేయవలసిన లేదు. యుద్ధంవల్ల యేర్పడ్డ ఈ విషమ పరిస్థితుల నెదుర్కొనుట ప్రభుత్వపు విధి.

ఈ మధ్య మద్రాసు ప్రభుత్వమువారు చేత కాగిత పరిశ్రమను వృద్ధిచేయుటకు గాను కాగితపు పరిశ్రమను నిపుణులాకరిని కొంత కాలము క్రింద్టట ఉద్యోగించిరి. కాని యింతవరకు కాగితపు పరిశ్రమను వృద్ధిచేయుటకు, ప్రభుత్వమువారు యేమియూ చేసినట్లు కనపడలేదు. ఆంధ్రదేశములో యిదివరకు కొంతమంది గృహపరిశ్రమల నుద్ధరించ ఉద్దేశముతో కొన్ని కేంద్రములందు అందు ముఖ్యముగ బెజవాడ, బందరు పరిసరములో యిదివరకే కాగితమును తయారుచేయుచున్నారు. కాని ప్రభుత్వసహాయము లేక నిపుణుల సలహాలేక కాగితపు పరిశ్రమ నుంచి పూర్వులు పూయుచున్నది. దీని కవసరమగు పెట్టుబడి చేయుటకు కూడ కొందరు సిద్ధముగ నున్నారు. కాని పరిశ్రమ కవసరమగు సౌకర్యములు ప్రభుత్వమువారివలన గాని లభింపవు. అందుచే వారు వెనుకాడుచున్నారు. కాన ఆంధ్రదేశమునకు కేంద్రస్థానమయిన బెజవాడయందు కాగితపుపరిశ్రమను స్థాపించుట గాని లేక యిదివరకు బెజవాడ ప్రాంతములలో కాగితము తయారు చేయుచున్న పరిశ్రమలకు సహాయముచేసి దానిని వృద్ధిచేయడముగాని లేక, సహకార పద్ధతులపైన నొక పరిశ్రమను స్థాపించిగాని, కాగితపు పరిశ్రమను వృద్ధిచేయుటకవసరము. జాగుచేయక ప్రభుత్వమువారు కాగితపు పరిశ్రమ నొకదానిని బెజవాడయందు స్థాపించి, కాగితపు కరువును కొంతవరకైన తీర్చెదరని ఆశించుచున్నాను. ఇట్లు,

'కాగితపు పరిశ్రమాభిలాషి'

చీరాల కమ్యూనిస్టులపై భా. ర. చట్టంకింద కేసు

ప్రాసిక్యూషన్ వారి ఆరోపణల సారాంశం

(మా విలేఖరులవద్దనుండి)

చీరాల, ఆగస్టు 22:— ఈవూరి కమ్యూనిస్టుసభ్యులగు 1 శ్రీయుత సి. యల్. నారాయణ (ప్రాగాకు కంపెనీ లేబరు యూనియన్ కార్యదర్శి), 2 జి. శేషయ్య, 3 పేటపాలెం వాస్తవ్యులు, జి. గరటయ్య, పేరాల, 4 క్రిస్టియన్ నాయకుడు శ్రీయుత నూతలపాటి జోసెఫ్ బి. ఏ. గార్లమీద చీరాల పోలీసువారు డిఫెన్సు ఆఫ్ ఇండియారూల్సు 38 సెక్షన్ 5 క్లాజు క్రింద పెట్టినకేసు నిన్న వాడరేవు మరియు ఒంగోలు జాయింటు మేజస్ట్రీటు శ్రీయుత ఆర్. సి. జోషి, ఐ. సి. యస్ గారియెదుట విచారణ ప్రారంభింపబడెను. ప్రాసిక్యూషన్ వారి తరపున పేరాల వర్తకుడు శ్రీ తేలప్రోలు యానాదిశెట్టిగారిని ఒకటవ సాక్షిగ విచారించిరి. అంతట కేసు యీనెల 27 వ తేదీకి ఒంగోలులో విచారణ జరుగునట్లు వాయిదా వేయబడెను. (ముద్దాయిల అరెస్టుగూర్చి లోగా ఈపత్రికలో ప్రచురింపబడెను.) ముద్దాయిలను పోలీసువారు సబ్‌జయిలులో యుంచుటకు ఒంగోలుకు గతరాత్రి తీసుకొనిపోయిరి.

ప్రాసిక్యూషన్‌వారి కథనము

పైముద్దాయిలమీద పోలీసువారు పెట్టిన చార్జిషీటు ననుసరించి ఈక్రింది విషయములు తెలియుచున్నవి. పైనలుగురు ముద్దాయిలు గతనెల 27 వ తేదీన చీరాల పోస్టాఫీసువద్ద మీటింగుజరిపి అందు ఉపన్యాసములు గావించిరనియు, వర్తకులు రూపాయి 1 కి 2 గజములుండ, మరియు రూపాయికి ఆరుశేర్లు బియ్యం అమ్మునట్లును, కిరసనాయలు అందరికి సరిగా అందు భద్రపరచుచూ ప్రతిచేనేతపనివానికి వడ్డను 1 కి ఒకరూపాయి కూలివచ్చులాగున చూస్తూ లేనియెడల లూటీలుజరుగునని ఆందోళనచేయమని ప్రజలను ఉద్బోధించినట్లును, ఆదిగాక మీటింగుజరుపుటకు ముందు ముద్దాయిలు పేరాల వీధులగుండ ఊరేగింపు జరిపి పైవిషయములను హెచ్చరించుచు ప్రజలకు, వర్తకులకు హెచ్చరికలు గావించిరనియు, అయిదురోజులకు పిదప ఎవరి ఆస్తివారు కాపాడుకోవలసినదని ప్రజలకు హెచ్చరించుచు పేరాలగ్రామము నాశకి దండోరాపంపిరనియు దానివల్ల ప్రజలు భయభ్రాంతులై ప్రజలలో అశాంతి ప్రబలిందనియు అప్పుడు పోలీసువారు, మేజస్ట్రీటు గారు తోడ్పడము తీసుకొని శాంతిని కాపాడిరనియు పైన చెప్పిన విధముగా వర్తకులు చేయవలెననియు, లేనిచో లూటీలు సంభవించునని చెప్పుచూ ముద్దాయిలు కరపత్రములు పంచిపెట్టిరనియు, అందువల్ల ముద్దాయిలు, ప్రజలను దౌర్జన్యము చేయుటకు స్వతంత్రులుగాని పరోక్షముగాని పురికొల్పినారని యు అందువల్ల ముద్దాయిలు డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సు 38 సెక్షను 5 వ క్లాజు క్రింద శిక్షార్హులని ప్రాసిక్యూషనువారి వాదన.

ప్రభుత్వమువారి తరపున ఒంగోలు అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్, శ్రీయుత భట్టిప్రోలు మాణిక్యారావుపంతులు యం. ఏ. బి. యల్. గారును, ఒక ముద్దాయి తరపున ఒంగోలు న్యాయవాది శ్రీయుత వట్టా హరినారాయణగారును పనిచేసిరి.

నెల్లూరు

ఆగస్టు 22:— శ్రీ తిక్కవరపు పట్టాభిరామిరెడ్డి యం. ఎ. గారు మూడుసంవత్సరముల ముందు నెల్లూరునుండి విద్యకొరకు అమెరికాకుపోయిరి. తిరిగి ఈ నెల తే 13 వ తేదీ నెల్లూరునకువచ్చి సురక్షితముగ మాతృభూమికి చేరినందున నిన్న (21-8-48) జమీన్ రైతు పత్రికాధిపతి నెల్లూరు రామానాయుడుగారు తెనేటివిందుచేసిరి. ఇష్టాగోష్ఠిగా రెండు గంటలసేపు రెడ్డిగారు మాట్లాడిరి. అమెరికాలో తెనగు పేర్పు ఉపాధ్యాయ వృత్తిలో యుంటిననియు, అమెరికా దేశస్థులలో కొందరికి తెనగు నేర్పితిననియు తెల్పిరి. అక్కడి విద్యార్థులు స్వయంపోషణతో విద్య నేర్చుకొనెదరనియు యింటినుండి డబ్బు తెప్పించుకొని విద్య నేర్చుకొనువారిని గౌరవముగా చూడరనియు చెప్పిరి.

రాజమహేంద్రవరము

ఆగస్టు 22:— ఆనందోత్సవ సందర్భమున శ్రీ ఆనంద మోహకోయిలు గర్గంటి ఉత్సవ సందర్భమున ది 20-8-48 సాయంకాలము పిఠాపురంగోన్నత పాఠశాలయందు శ్రీ ధార్వాడ రామమోహనరావుగారి రచ్యశతక్రింద బహిరంగసభ జరిగెను.

శ్రీయుతులగు కంభంపాటి రామశాస్త్రి వెలిశెట్ల మూర్తిప్రకాశంగార్లు సభలో ఉపన్యసించిరి.

స్టాండర్డు గుడ్డ అమ్మకం

స్టాండర్డు క్లాత్ దుకాణమును శ్రీ తటవర్తి ఫుల్లయ్యప్రచర్సువారు 20-8-48 తేదీనుంచి బజారులోనున్నవారి కొట్టుప్రక్కన

నాయుడుపేటలో ఇళ్లసోదాలు

నాయుడుపేట, ఆగస్టు 20:— 20-8-48 తేది సాయంత్రం 5 గంటకు నెల్లూరు సి. ఐ. డి. యిన్‌స్పెక్టరు సర్కిల్ యిన్‌స్పెక్టరు సబ్‌యిన్‌స్పెక్టరు 6 మంది పోలీసులిబ్బందితో వచ్చి కాళప్పయింటిని సోదాచేసి 8 పుస్తకాలను వశపరచుకొనిరి. తర్వాత కమ్యూనిస్టుపార్టీ ఆఫీసును సోదాచేసి 12 పుస్తకాలను తీసుకొనిపోయిరి. యీ సమయంలో కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులోవున్న కామ్రేడ్ పి. రామకోటయ్యగారి పంచినికూడా సోదాచేసిరి. ఆపంచిలో ఏవీకొరకలేదు. సర్చివారంటు చూపమంటే చూపకనే లోపల ప్రవేశించిరి.

ఈ సోదాలు రాత్రి 9 గంటలవరకు జరిగినవి. (ఒ. వి.)

భర్త జూదపుటప్పు మునకు భార్య ఆత్మహత్య

వుయ్యూరు, ఆగస్టు 23:— ఈ నెల 17 తేదీ సాయంత్రం వుయ్యూరులో బావిలో పడిన మేదరస్త్రీ శవమును కంకిపాడు పోలీసు సబుయిన్‌స్పెక్టరుగారు పైతీయించి విచారణచేసి పంచాయతీ జరిపిరి. పోస్టుమార్టమునకు శవమును పామర్రు హాస్పిటలుకు బంపినారు. పంచాయతీవార్లు సంసారకలహమువల్ల ఈ స్త్రీ నూతిలో పడియుండవచ్చునని తేల్చినారు. చనిపోయిన సీతామహాలక్ష్మి భర్త తాను రు. 25/- లు గుర్రెపోతు పందెములో ఆ క్రిందరోజున పోగొట్టితినను కోపముచే తనభార్య నూతిలో పడినదని తలచినట్లు చెప్పెను.

మదరాసు రేడియో

(25-8-1948 బుధవారం)

మదరాసు 1. 211 మీటర్లు. ఉ. 7-40 రికార్డులు. 8-30 నుండి 9-0 వి. నారాయణ అయ్యరు (వీణ)

మ. 1-0 వి. నారాయణయ్యరు (వీణ) 1-40 రికార్డులు. 2-5 ముఖవీణ. 2-10 వి. వి. యస్. రాజం. 2-30 హైస్కూళ్లకై ప్రసారం. 3-0 నుండి 3-30 రికార్డులు.

సా. 4-30 స్త్రీలకై ప్రసారం. 5-0 రికార్డులు. 5-30 సి. మాశిలామణి (నాగస్వరం) 6-15 రికార్డులు. 7-0 తెలుగున ప్రసంగం. 7-30 సి. మాశిలామణి (నాగస్వరం) 7-45 మూకాంతం (తెలుగులో సిన్నకథ) మునిమాణిక్యం నరసింహారావు. 8-0 మాడామణి 8-45 ప్రభావము- తెలుగు నాటిక. (జే. వెంకట్రావు) 9-0 రికార్డులు. 9-45 రికార్డులు. 10-0 నుండి 10-30 సైనికులకై ప్రసారం.

(48.73; మీ.) ఉ. 7-40 తెలుగులో వార్తలు. 7-50 రికార్డులు. 8-0 నుండి 9-0 మదరాసు 1 లో పలె.

(41.27 మీ.) మ. 1-0 నుండి 2-0; 2-10 నుండి 2-30 మదరాసు 1 లో పలె. 2-5 తెలుగువార్తలు.

సా. 4-30 నుండి 6-0; 6-30 నుండి 7-0 మదరాసు 1 లోపలె. 7-0 సి. మాశిలామణి (నాగస్వరం) 7-10 గ్రామీయులకై ప్రసారం. (తెలుగు) 7-45 నుండి 9-20 మదరాసు 1 లో పలె.

(48.73 మీ.) రా. 9-30 మూడామణి. 9-45 నుండి 10-30 మదరాసు 1 లో పలె.

స్వదేశీ మిల్లు నూలు

మద్రాసు, ఆగస్టు 24:—

జపాను పట్టుపలె కనబడునూలు

(5 పౌనుల కట్ట)	రు. అ. పై.
54/2 నిప్పాన్ నలపరకం	34-0-0
జపాను రెయాన్ నూలు (సింగిలు)	
(10 పౌనుల కట్ట) 150 (ఏ)	స్టాకులేదు
(150 నెం. 1) జోతి	,,
2/150 స్టార్ ఎలిఫెంటు (10 పౌనులు)	
జపాను రెయాన్ నూలు	స్టాకులేదు
మధురమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	18-4-0
40 నెం. (5పౌ॥కట్ట) బూడిదరంగు	12-10-0
60 నెం (5పౌనులు) బూడిదరంగు	21-12-0
80 నెం (5 పౌనులు)	28-8-0
(కోయంబత్తూరు మిల్లునూలు)	
మదరాసు ధరలు	
20 కొచ్చిన్ (10 పౌ॥ కట్ట)	17-4-0
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	17-12-0
40 నెం కామధేను (10 పౌ)	24-12-0
40 నెం కొచిన్ (10 పౌను)	స్టాకులేదు
60 నెం పయనీరు (5 పౌ)	23-0-0
60 నెం కొచారి	22-8-0
60 నెం గవలక్ష్మి (5 పౌ)	స్టాకులేదు
80 ఎస్. నెం కొచ్చి (5 పౌ)	,,
80 నెం. పయనీరు (5 పౌనులు)	,,
80 నెం.	30-0-0
100 నెం. పయనీరు	,, స్టాకులేదు
,, ,, ఇతర రకాలు	48-0-0
28 నెం (10 పౌ)	20-0-0
60 నెం ,,	20-12-0
82 నెం	21-8-0

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, ఆగస్టు 24:— (531 పౌ॥ బో॥ 1-కి ఎక్సు కోస్టాగిడ్డంగులు)

గ్రౌండ్‌నట్ రకం	మెషిన్‌పప్పు	ఆఫీసురకం
,, ,, ,,	88-8-0	85-12-0
,, ఖజాకుధర ,,		87-0-0

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం స్టాకులేదు

ఎక్స్ పెల్లరు	164-0-0	165-0-0

టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి 15-12-0

ఆముదము (మిల్ డిలెవరీ) ఎక్సు పెల్లరు పర్ షరగ్లీషు కొండి 500 పౌనులు గలది 1-వరకం 185-0-0 190-0-0

చక్కెర

కాన్పూరు	48-15-8	46-5-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, ఆగస్టు 24:—		1-0 నం.
పసరను 1-కి (టోకుధర)		51-8-0
పసరను 1-కి (చిల్లర ధర)		51-12-0
పెట్లా బంగారు	(తులం)	72-0-0
గోల్డు మూసా తులము 1-కి		71-8-0
వీసపెండి తులము 100-కి	(రెడి)	109-12-0
వెండి తులం 1-కి		1-2-0

వేలం నోటీసు

కడపటవుళ్లలో యుండే నాయకంటి సుబ్బయ్యతో ప్రొద్దుటూరులో యుండే సగళా చిన్నవెంకటసుబ్బయ్య కుమారుడు సుబ్బరాయుడుచేసిన కాంట్రాక్టులలోకి సంబంధించిన చిత్రామిల్లు S. C. 781 మల్లు 4 జేళ్లును కాంట్రాక్టు మరత్తుల మేరకు సదరు సగళా సుబ్బరాయుడు పైకం కట్టి డిలవరి తీసుకొనక పోయినందున సదరు నాలుగు జేళ్లను తే 28-8-48 దీ సాయంత్రం 5 గంటలకు కడపలో పా. శంకర్ లాల్ గెవరుచెందు జవుళి అంగడిలో బహిరంగముగ వేలం వేయబడును.

కడప, 23-8-48. } నాయకంటి సుబ్బయ్య, కడప.



.....గవ్వలు సరిగా పండెం పడకపోతే మీ భార్యా, బిడ్డలయొక్క భవిష్యత్ రక్షణకూడా దైవాధీనం అని వదిలేస్తారా? మీ అదృష్టం బాగుంటే సరే! బాగుండకపోతే? అటువంటి పరిస్థితులయిన ఆధారపడక మీ యొక్కయు మీ కుటుంబము యొక్కయు రక్షణను యేల భద్రపరుచుకోగూడదు? మీ యాస్వత్వంలోనే, మీకు మంచి రాబడి వున్నప్పుడే, జీవితభీమా ప్రీమియం చేతిలోనుండి తీసుకొనుట కష్టమగావున్నప్పుడే భీమా చేసుకోండి. యూనియన్ లైఫ్‌లో భీమా చేసుకొనుడు. మా వివిధ స్కీములను మీకు నచ్చించి, మా అవసరాలకు తగినట్లు సలహా నిచ్చుటకు మీప్రతినిధి మిమ్ముల సందర్శించగలడు. అతనిని యెప్పుడు రమ్మనెదరో మాకు తెలియజేయుడు.

జే. ఎం. అఖూనేగారు, మేనేజింగు డైరెక్టరు.

యూనియన్ లైఫ్

అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

(సామాన్యులకు సామాన్యమానవులకు అక్కరకు వచ్చు కంపెని)

హెడ్ ఆఫీసు: ఫోర్టు, బొంబాయి.

బ్రాంచీలు:-నూరట్, బరోడ, అహమ్మదాబాదు, రాజకోట, కరాచి, ధార్వాడ్, కొల్హాపూర్, నాగపూర్, మద్రాసు, కొలంబో. చీఫ్ ఏజన్సీస్:-కలకత్తా, అమరావతి, జాంషెడ్‌పూర్. ఇండియా, సిలోను, బ్రిటిష్ యీస్టు ఆఫ్రికా అంతటా ఏజన్సీలుకలవు. "యూనియన్ లైఫ్" పాలిసీలు హెచ్చుప్రీమియంలేకుండ, శత్రువస్తువులకుండి రక్షణయొసంగును.

మద్రాసుప్రెసిడెన్సీ అంతటను, పలుకుబడిగల ఏజంట్లు, అర్గనైజర్లు కావలెను

బ్రాంచి కార్యాలయానికి వ్రాయుడు:

యూనియన్ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్,
9, ఆర్మీనియన్ వీధి, వై.ఎం.సి.ఏ. బిల్డింగు, :: :: మద్రాసు.



టాటా కెమికల్స్ ప్రారంభము కాగానే దేశీయ పరిశ్రమలో బ్రహ్మాండమైన సంచలనము కలిగినది. పరిశ్రమకు అవసరమైన మూల రసాయనికములు వ్యాపార మొత్తములలో స్వల్ప ధరకు లభించగలవు.

టాటావారు చేయుప్రయత్నము లన్నియు వుత్తమ జాతి రసాయనికములను తయారుచేయుటకే. ప్రతి పదార్థము ఎప్పటి కప్పుడు టాటా రిసర్చి లేబొరేటరీలలో పరీక్షించబడి వుత్తమ పద్ధతుల ననుసరించి తయారు చేయబడును.

రసాయనికములు పరిశ్రమాభివృద్ధికి తోడ్పడు మార్గముల నభ్యసించుటకు ప్రవీణత చెందిన సలహాసంఘము నిర్వహింప బడుతున్నది.

దేశీయ పరిశ్రమకు ఆయువుపట్టయిన టాటావారి ఈ రసాయనిక భృత్యమము దేశంలో పనిపాటలకు, అభ్యుదయమునకు, అభివృద్ధికి వాస్తవమైన సహాయము చేయుచున్నది.

టాటా కెమికల్సువారు దినుసవాటిని తయారుచేయుటకు ప్రారంభించినారు.

సోడాయాష్, కాస్టిక్ సోడా, సోడా బైకార్బొనేట్, లిక్విడ్ క్లోరైన్, బ్లీచింగ్ పౌడరు, మెగ్నీషియమ్ క్లోరైడ్, పొటాషియమ్ క్లోరైడ్, ఎప్సమ్ సాల్టు, బైజరైట్, కార్బొరైట్, బైసైట్.

టాటా కెమికల్స్

దేశీయ పరిశ్రమలకు తోడ్పడుచున్నవి.

సెల్లింగు యేజంట్లు:—సోడాయాష్, కాస్టిక్ సోడా, సోడా బైకార్బొనేట్, లిక్విడ్ క్లోరైన్, బ్లీచింగు పౌడరు: టాటా ఆయిలు మిల్సు కంపెనీ, లిమిటెడ్, (సేల్సు డిపార్టుమెంటు) బాంబేహౌస్, బ్రూస్ స్ట్రీట్, ఫోర్టు, బొంబాయి.

సెల్లింగు యేజంట్లు:—మెగ్నీషియం క్లోరైడ్, ఎప్సం సాల్టు: పయనీర్ మెగ్నీషియా వర్క్సు లిమిటెడ్, వార్టన్ బ్యాంకు బిల్డింగ్, యస్ ఫ్లాట్ రోడ్, ఫోర్టు, బొంబాయి.

టాటా కెమికల్స్ లిమిటెడ్ వారిచేత ప్రకటింపబడినది.

No. T. C. 4 A.



తయారుచేసినది:—
ఇండో కమర్షియల్ సిండికేటు,
విజయపురం (ఎస్. ఐ. ఆర్.)



ఫ్రాంక్ రాస్ & కో లిమిటెడ్, కలకత్తా.

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు)వారి
కుష్టు - సుఖ - చర్మ బొల్లి -
ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే, ఇట్టి దీర్ఘవ్యాధులకు పెట్టెడెంటట చికిత్స కని పెట్టి, వేలకొలది రోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.
ఒకరకములకు:— రెడ్డి అండ్ కో, (రిజిష్టరు) గోపాలపురము, (నయా) తణుకు, తూ॥గో॥

"లివరైట్స్"
పిల్లకడుపుల పిల్లవాడికి



AV. 7

రాచూరు హరిజనుల రైతు కలహాలు

మేజిస్ట్రేటుకోర్టులో ఫిర్యాదులు

రైతులపై 'అత్యాచారపు' ఆరోపణలు

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, ఆగస్టు 23:—

తాడేపల్లిగూడెం తాలూకా రాచూరు గ్రామంలో, మోతుబరులైన ఈ క్రిందివారిమీద ఆ గ్రామవాసులేయైన హరిజనుల కొమ్మిన బ్రహ్మయ్య, కొమ్మిన నాగయ్య, అనువార లిరువురూ, ఈ క్రిందనేరములు మోపుతూ తా॥ గూడెం స్టేషనరీ సబు మేజస్ట్రేటుగారియెదుట ఈనెల 18-వ తేదీ ఛార్జీ దాఖలుచేసినారు. ఛార్జీలో తెలుపబడిన నిందితులు 1. రామిరెడ్డి పద్దారెడ్డి (గ్రామమున సబు), ఈనూరారెడ్డి, 3. ఈ నాగిరెడ్డి 4. ఈ వెంకటరెడ్డి, 5. ఈ గంగిరెడ్డి, 6. ఈ ఆదిరెడ్డి, 7 ఈ పెద్దిరెడ్డి, 8, పంద పిచ్చిరెడ్డి, 9. వోలేటి పెద్దిరెడ్డి, 10. ముప్పిడి పిచ్చిరెడ్డి, 11 ముప్పిడి చిన వెంకటరెడ్డి, 12. మరిడి వెంకటరెడ్డి, 13. బోదరపునర్సిరెడ్డి, 14. చింతపల్లి అంజిరెడ్డి, 15 పెద్దింటి వెంకటరెడ్డి, 16 పీకేటి వెంకటరెడ్డి, 17. ఈ వీరారెడ్డి, 18 ఈ చినవీరారెడ్డి, 19. చింతపల్లి నర్సారెడ్డి

ఛార్జీలో నిందితులు పలివీరన్న నేరం ఈవిధంగా తెలుపబడింది.

ది 12-8-43 తేదీకి కొంలదికాలం క్రితం కొమ్మిన బ్రహ్మని చూడిఆవు, సూరారెడ్డి పొలంలోపడగా ఆయన దాని కొమ్ము ఒకటి విరుగగొట్టి బందెవేసెను. బ్రహ్మన్న అతని సోదరులు గన్నయ్య బందెవదలించి తెచ్చుకొని, ఆవును బందెకు మాత్రమే పెట్టక, కొమ్ము విరుగగొట్టిన న్యాయమా యని, అడుగగా 2 వ ముద్దాయి వాళ్లని దుర్భాషలాడి, మాలపెద్దలను, మల్లీ తగువుకు రావచ్చాగా అని పొమ్మన్నాడట. 11 వ తేదీ రాత్రి 19 గురు నిందితులూ కలసి మాలపల్లిలో బ్రహ్మన్న యింటికి వచ్చి, అతనిని అనేక విధాల బండబూతులు తిట్టి, "పక్కకు కొట్టినట్లు కొట్టమని" ఒకరి నొకరు ప్రోత్సహించుకొనుచుండగా, బ్రహ్మన్న కుటుంబ భయపడి యింట్లోదూరి గొళ్లెము వేసికొనారు. దానిమీద నిందితులు యింటికిబైట గొళ్లెంబెట్టి నిప్పు అంటించగా లోపలివాళ్ళ కేకలు పెట్టినమీద చుట్టుపక్కలవాళ్లు వచ్చి నిప్పు ఆర్పివేశారు.

మర్నాడు, మల్లీ ఈ నిందితులందరూ మాలపల్లి వచ్చి, బ్రహ్మనిని, నాగన్ననూ చేతులకు తాళ్లుకట్టి ఊళ్లోకి తీసికునిపోయి ఎండలో చెరువుగట్టున గానుగ నెట్టుకు కట్టివేశారు. మాలపల్లిలో యితరులు కొందరు అడ్డంరాగా, ఆ డ్డు వచ్చిన వాళ్లని చంపుతాము మాలపల్లి అంతా తగులపెడ్తాం అని బెదరించారు. చెట్టుకు కట్టివేసింతరువాత నూరారెడ్డి యితరులు బ్రహ్మన్ననూ, నాగన్ననూ కర్రలతో మోదినారు ఈసంగతి తెలిసి వాళ్లసోదరి పుసులుమర్తి గొంతెమ్మ వచ్చి వాళ్ళని విడదలి చేయుమని నిందితులను బ్రతిమాలి ఫలంలేనందున దెబ్బలుకొట్టువుడు అడ్డుపళ్ళగా నిందితులలో ఆమెనుకూడతిట్టి పీపువీద ఖుజంమీద తొడమీద కర్రలతోకొట్టి బాగ అవమానంకలుగచేశారు. తర్వాత నిందితులు బ్రహ్మయ్య గన్నయ్యలచేతి యింకా యితగులచేతి కాగితములమీద వేలిముద్రలు వేయించికొని, పాపాట్లు యింకా ముందున్నవిలే అని అంటూ వదలివేశారు.

ఈ కారణాలవలన నిందితులు పీనల్ కోడు 147, 323, 342 సెక్షనుల క్రింద నేరంచేశారని, ఛార్జీలు దాఖలుచేయబడినవి ఈతగెట్టుకు కట్టివేసినప్పుడు, మోహిని అరవతడు వచ్చి పోలీసువారికి రిపోర్టు చేసికోగా నీవే ఛార్జీ పెట్టుకోమని పోలీసువారు పెద్ద చెవిని పెట్టినారని కూడ దలుపబడెను.

ఈ సంఘటన ఫలితంగా కొందరు మాలలు, ఊరిలోని రెడ్లకు భయపడి ఊరు విడిచి పరారి అయిరని కూడ రూఢిగా తెలుస్తోంది.

18 వ తేదీనే ఆ గ్రామవాసుల్లో ఒకడు పై ఛార్జీలో నిందితులలో ఒకడుగా యైన మంద పిచ్చిరెడ్డి, 12 వ తేదీ ఉదయము గల్లంగు మాలలు చిన జనవరావులో జనము ఎత్తుకొని తీసికొని పోవుచుండగా, తమ్ము, ముప్పిడి వెంకటరెడ్డి వాళ్లను పట్టుకొని చెరిలోనికి తీసికొని పోవుచుండగా, ఇద్దరు తప్పించుకొని పారిపోయినారని మిగిలిన యిద్దరునూ గ్రామములోకి తీసికొనిపోయి పెద్దలవద్ద తగువుపెడుచుండగా, 40 మంది మాలలు కలిసి దొమ్మిగా వచ్చి తమనూ, వెంకటరెడ్డిని కొట్టివారని, ఆనే దానియేలు, మరి 27 గురు, పంగిజనులు, మీద ఛార్జీ దాఖలు చేసినారు, రండు ఛార్జీలు ఈ నెల 30 వ తేదీకి వాయిదా వేయబడినవి.

అహ్మదాబాదులో అరెస్టులు

అహ్మదాబాదు, ఆగస్టు 23:—

శ్రీపురుషోత్తమదాస్ బ్రహ్మభట్ గాంధి భా. క. ని. క్రింద ఇవాళ అరెస్టుచేశారు.

ఖార్కావు రష్యనుహస్తగతమైనది

(1-వ పేజి తరువాయి)

ము. రెండేండ్లలో నాలుగుసార్లు చేతులుమారినది. రష్యా-జర్మనీ యుద్ధమారంభమైన నాలుగు నెలలో ఇది జర్మనులకు చిక్కినది. 16 నెలలు వారి ఏలుబడిలోనున్న తర్వాత రష్యనులు ఈ ఏడు ఫిబ్రవరి 16 వ తేదీ నూటిగా ఎదుటి నుండి వచ్చి దాడి గావించి దానిని బాగుకొనిరి. మళ్లీ మార్చి 15 వ తేదీ జర్మనులు పట్టుపట్టి దానిని వశముచేసికొనిరి. ఇప్పుడు తిరిగి జారవిడుచుకొనిరి. శత్రువు చేతిలో పడకముందు 9 లక్షల కార్మికుల లిచ్చుట టాంకులు తయారు చేయుచుండిరి. నెలకు కొన్ని వేల విమానములు తయారగుచుండెను. యంత్రములు రైలింజన్లు విద్యుత్సామగ్రి వీటి ఉత్పత్తికి ఈ నగరము ప్రసిద్ధము.

రష్యనుల యుక్తి

స్టాలిన్ గ్రాడుపద్ద జయించుటకు తోడ్పడిన యుద్ధతంత్రము నే రష్యనులు ఈ తేప ఖార్కావుపద్ద జయించుటకు అవలంబించి చరితార్థులైరి. నగరంలోనూటిగా ప్రవేశించుటకు బ్రహ్మాండమగు ప్రయత్నము ముందుగా చేయలేదు. ఉత్తరమునను దక్షిణమునను విజృంభించి నగరమునకు చాలామైళ్లదూరమున పడమరనున్న స్థలములను ముందుపట్టివేసెను. తరువాత ఖార్కావుకువచ్చు రైలుమార్గములను లోబరచుకొని తర్వాత క్రమక్రమము నగరమునుపమీరించి చుట్టివేసెను. ఇప్పుడు నగరమునుండి శత్రువేన వైరృతిదిక్కుగా పెల్లాపెదరుగా కారిపోవుచున్నది.

ఖార్కావు ప్రాముఖ్యము

ఉత్తరమున మాస్కోనుండి దక్షిణమున కాకసస్సువరకు ఏస్థలములమీదపట్టిన ఆస్థలమీద దూకుటకు ఖార్కావు జర్మనులకు అతిముఖ్యమగు కేంద్రముగానుండెను. అందుకు వలయు సైన్యమును యుద్ధసామగ్రిని చప్పుట చేర్చిపెట్టుకొనిరి. వారిసైన్యము కనపరితమగునట్టము కలిగినది. యుద్ధసామగ్రిలో చాలాభాగమును వారు నిడిచిపోయిరి కాని కూడా తీసికొనిపోలేదు. రష్యనులు చిక్కకుండ ధ్వంసముచేయుటకు వారికి తగిన వ్యవధి లభించనేలేదు. వీలనలేకపోయెను. ఈ యుద్ధసామగ్రి తేలుకు చిక్కుట రష్యనులకు గొప్పలాభము.

ఖార్కావునుండి బయలుదేరు రైలుమార్గములను రష్యనులు చేజిక్కించుకొనగలరు. ఖార్కావును చేతిలోనుంచుకొనిన రష్యనులకు దక్షిణరష్యాలో అత్యంతాన్నమూలమగు పరిస్థితి ఏర్పడినదని చెప్పవచ్చును పడమరగా శత్రువును నెట్టుకొనుచు యూక్రేను ముఖ్య పట్టణమగు కీవ్ వంకకు పయనము సాగించవచ్చును. కీవ్ నిపర్ నదిమీద నున్నది. రష్యాలో ధాన్యము విశేషంగా పండు ప్రదేశము యూక్రేను. అందువల్ల నే జర్మనులకు కన్నుకుట్టెను ఖార్కావు స్వాధీనమువల్ల యూక్రేను సంపూర్ణముగా ఆక్రమించుట సుసాధ్యమగుచున్నది. ఇందువల్ల రష్యనుల శిబిరము కొదవేయును. వారి ఆశలు ఫలించును.

ఉత్తరమున, మాస్కోకును దక్షిణమున క్రిమియాకును పడమర కీవుకును పోవు రైలుమార్గములు తమ చేతికివచ్చుటయు యూక్రేను సంపూర్ణాక్రమణకునకు మార్గమేర్పడుట మాత్రమే కాక రష్యనులకు ఖార్కావువల్ల వేరొక మహత్తరమైన ప్రయోజనము సిద్ధించగలదు. చలికాలమున యుద్ధము సాగుటకు ఖార్కావు అత్యంత ఉపయుక్తమగు కేంద్రముగా పనికివచ్చును.

జర్మను ప్రకటన

ఖార్కావును తాము వదలుకొన్నట్లు జర్మనుల వార్తాసంఘము ప్రకటించి తాము వెనుకకు వచ్చుచున్నట్లు తెలిపి, తమకుసప్లయి రావలసినస్థలములు చేరువయుచున్నవని తెలుపుకొనెను.

సువిమాక్రాస్నోగ్రాడులు రష్యనులకు లక్ష్యములు

ఖార్కావుకు వైరృతిగా పోల్టావాపలకము కొట్టిక్రోజులలో తప్పదు. అచ్చట క్రాస్నోగ్రాడులో శత్రుసేనకుకూడ కోజలు దగ్గరకు వచ్చినవి.

ఖార్కావుకు ఉత్తరమున సుమీనోను శత్రురక్షణలుకూడ శీఘ్రముగానే ధ్వంసమగాగలవు.

యూక్రేనులో ఉత్తరమునసుమీనోనుదక్షిణమున క్రాస్నోగ్రాడులోను పాదము పెట్టిన, మధ్యనున్న ప్రదేశమును అవలీలగా పట్టుకొనవచ్చును. ఆ ప్రదేశమునుమీదుగా పడమరగా నీపరునదితీరమునకు ఘోరయుద్ధము చేయుటయు నీపరునదీతీరపట్టణమును కీవును కబళించుటయు రష్యనుల అనంతర కార్యక్రమముగా ఏర్పడగలదు.

వారాషిలావ్గ్రాడు వైరృతిగా రష్యను విజయం

ఖార్కావుకు ఉత్తర దక్షిణపశ్చిమముల రష్యనుల యత్నము లీరీతిగానుండగా ఖార్కావుకు ఆగ్నేయమున, దాపెట్లు మ్యూస్ ప్రాంతమున వారాషిలావ్గ్రాడుకు వైరృతిగా, శత్రురక్షణలను రష్యనులు

చుంకింగ్‌పై విమానదాడి

జపాను విమానాలు రెండు తరంగాలుగా వచ్చినవి

ఆన్‌హ్వేలో జపాను సంరంభం

చుంకింగ్, ఆగస్టు 23:—

నేడుదయం జపానువిమానాలు చుంకింగ్ నగరంపై దాడిజరిపి బాంబులు వేసినవి. ఒక జపాను విమానం పడగొట్టబడెను. చుంకింగ్‌పై వెనకసారి దాడిజరిగి రెండు వత్సరములైనది. నేటి దాడిలో ఇరువది ఏడేసి విమానాలు రెండు తరంగాలుగా వచ్చెను. మొదటి దాడి పట్టణపు పడమటి పరిసరములపై జరిగెను. రెండవ సారి చుంకింగు దిగువనున్న వాంపీన్‌పై జరిగెను.

చైనా విమానములుపై కెగసి, శత్రువిమానములు కొట్టివేసెను.

ఆన్‌హ్వే రాష్ట్రమున జపాను సంరంభం

ఆన్‌హ్వే రాష్ట్రపు ఉత్తర భాగమున కౌయూంగ్ ప్రాంతమున జపానుసేనలు కొత్తగా, వేల కొలది జపాను సేనలు పురోగమించి దాడిసాగి, చుచున్నవి. శత్రుయత్నములకు తీవ్రమగు పోరాటము జరిగినపిదప చైనాసేనలు శత్రులు చెనుకకు కొట్టెను.

హూపేరాష్ట్రపు దక్షిణభాగమున టయే పట్టణముపైకిగూడ జపాను సేనలు దాడిసాగించినవి. కాని అచ్చటగూడ చైనాసేనలు శత్రులజెనుకకు కొట్టివేసెను.

టాంజియర్సులో జర్మనులు

హెూరు - ఫ్రాంకో సంభాషణలు

లిస్బను, ఆగస్టు 23:—

సర్ శామ్యూలు హోరు (బ్రిటిషురాయబారి) స్పెయిను అధ్యక్షుడగు ఫ్రాంకోగారి సంభాషణలందు యుద్ధ సమయంలో టాంజియర్సులోని పరిస్థితులగూర్చి ముఖ్యంగా చర్చించినట్లు తెలియుచున్నది. బ్రిటిషు జలసంధి మిత్రసేనల మార్గములకు ప్రధానమయినది. అందుచే దానికి దక్షిణముగానున్న టాంజియర్సు ప్రాంతమందు జర్మనులు అధికంగా నుండుట బ్రిటిషువారికి అవమానంగానుంది. మిత్రమండలిబలం అధికమగుచున్న యీప్రాంతాలలో స్పెయిను తాటస్థ్యంగూర్చి సర్ హోరుగారు చాల పట్టుదల వహించిరని తెలియుచున్నది.

భేదించినట్లు వార్తవచ్చినది. ఇట్లు జరిగినది, మ్యూస్‌నది మీద స్కుబిషేవోపద్దనైయుండును. రష్యను లిచ్చట తామే చేసిన సందును పెడల్పుచేసికొనుటకుగాను సేనలను కొల్లలుగా తెచ్చుచున్నట్లు జర్మను రేడియో ప్రకటించినది. స్కుబిషేవో, స్టాలిన్‌కోట 60 మైళ్లదూరము మాత్రమే. రష్యనులు స్టాలిన్‌కోట వరకు వచ్చుట తటస్థించినచో, ఇటియుకు దక్షిణమున పోరుచున్న రష్యనులకు సహాయముగా పోగలరు. స్కుబిషేవోపద్ద వెనుకకు తగ్గకూడదని పై వారి ఉత్తరువులు చేసినప్పటికిని, వెనుకకు తగ్గనందునులు పడుటజర్మనులకు సాధ్యము కాకుండనున్నది. దానాపేకో-అంబ్రోజెవ్కా రైలుస్టేషనును శత్రువేన లప్పుడే వదలుకొనెను.

ఖార్కావుకు పడమరగా ముందుకుపోవు పోవియటు సేనకు 80 స్థలములు క్రొత్తగా బడినట్లు రష్యనుప్రకటన యెరిగించుచున్నది.

స్మాలెన్స్కురంగం

స్మాలెన్స్కు రంగమున స్పాస్ జవెస్కుకు వైరృతిగా రష్యనులు ఆశ్వికళములను వాడుచున్నారు. అందువల్ల వారుద్దేశించిన ప్రయోజనము సమకూరుచున్నది ఒక ఆశ్వికదళము ముఖ్యమైన కొండనుండి శత్రువును తరిమివేసి, ఇతర రష్యనుసేనలు సహాయముగా వచ్చువరకు, దానిని నిలువబెట్టుకొనగలిగెను.

స్టాలినోకు 31 మైళ్ల దూరమున రష్యనులు

మాస్కో, ఆగస్టు 24:—

యూక్రేనులో రష్యనుల కైవసమైన వానిటాలో అంబ్రోజోవ్కా స్టాలినకు 31 మైళ్లఆగ్నేయము వారాషిలావ్గ్రాడుకువైరృతిగానున్న ఈ ప్రదేశమున 8 సార్లు తిరుగుదాడిని రష్యనులు మళ్లించిరి.

ఖార్కావుకు పడమరగా ఘోరమగు బాంకుయుద్ధములు సాగుచున్నవి.

లెండవరంగం - బ్రిటిషుపత్రికల ప్రచారం

లండను, ఆగస్టు 24:—

"ఖార్కావుపద్ద కూడ అద్భుతముగా విజయము గాంచిన రష్యనులపట్ల బ్రిటిషువారు అమెరికనులు తమకృతజ్ఞతను వెంటనే కార్యాచరణలో కనబరచవలెను. రష్యా కోరుకోతిని వెంటనే లెండవరంగం ఏర్పరచవలెను" అని లండనులోయున్న మాంచెస్టరు గార్డియన్ యార్కుషైరుపోస్టు మొదలగు బ్రిటిషు పత్రికలు సంపాదకీయములలో గట్టిగా వ్రాసినవి.

కీ॥ శే॥ యం. సి. రాజా

హరిజననాయకుని అస్తమయం

మదరాసు, ఆగస్టు 24:—

రావుబహదూరు ఎం. సి. రాజాగారు, ఎం. ఎల్. ఎ. నిన్నరాత్రి 8 గంటలకు సెంటు తామసుమపుంటులో తమయింటియందు మరణించిరని తెలుపుటకెంతయో విచారమగుచున్నది. వీరికి 60 సంవత్సరములు. అస్వస్థతవల్ల గతవారమునందే చంగల్పటు జిల్లాబోర్డు అధ్యక్షుపదవికి రాజీనామానిచ్చిరి వీరు 1905 సంవత్సరము స్కూలుమాస్టరుగా నుండి స్వపంథీయులను నిమ్నజాతుల ఉద్ధరణకు పాటుబడుటకై ఆపని విడిచిరి. మాంటేగుగారివద్దకురాయబారంచెచేసిరి. 1919లో శాసనసభకు నామినేటు చేయబడిరి. 1927 నుండి 1937 వరకు కేంద్రశాసనసభ్యులుగ నుండిరి. రౌండుటేబిలు సభ్యులుగ లండను పోయిరి. అ. భా. నిమ్నజాతుల సంఘాధ్యక్షులుగ పలుసంవత్సరములు పనిచేసిరి. పూనా ఒడంబడికయందు ప్రధానపాత్ర వహించిరి. 1937 లో ఇంటరిం మంత్రిగ పనిచేసిరి.

రాయలసీమలో క్షామ నివారణ సంఘపర్యటన

ఆంధ్రమహాసభ కార్యదర్శి ప్రకటన

నంద్యాల, ఆగస్టు 23:—

నంద్యాలనుండి ఆంధ్రమహాసభ కార్యదర్శి శ్రీ వెన్నేటి సత్యనారాయణగారు ఈ క్రిందిరీతివార్త పంపుచున్నారు:—

రాయలసీమలో శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి నాయకత్వమున పర్యటనం గావించుచున్న ఆంధ్రమహాసభ కేంద్ర క్షామ నివారణసంఘమువారు చాలా క్షామనివారణ కేంద్రములను దర్శించినమీదట బళ్లారి కర్నూలుజిల్లాల పర్యటనము పూర్తిచేసి సంఘమువారు క్షామనివారణ కేంద్రములలో జిల్లాకలెక్టరుతోను ఇతర అధికారులతోను సంప్రదించి స్థితిగతులను బాగుగా తెలిసికొనిరి. ఆహారధాన్యములు తగినంతగా లేకపోవుటచే, చాలా కేంద్రములయందు పనిచేయువారికి ధాన్యరూపమున గాక, ద్రవ్యరూపమున కూలి చెల్లింపవలసి వచ్చుచున్నది. ప్రతిచోట పనివారు గగ్గోలు పెట్టుచున్నారు. అన్నిచోట్ల ధరలు హెచ్చుగా నున్నవి. అందున గ్రామసీమలలో విపరీతముగా నున్నవి. హెచ్చు ధరలకు గూడ ఆహారధాన్యములు దొరకుటలేదని కర్నూలుజిల్లాలో ప్రతిచోట ప్రజలు చెప్పిరి. ఇందువల్ల ప్రజలు నిరాహారులుగా మండవలసి వచ్చుచున్నది. ఈ రెండు జిల్లాల ఆహారధాన్యముల కోటాను వెంటనే హెచ్చించుటవసరము. క్షామ ప్రాంతములుగా ప్రకటింపబడని తావులలో గూడ కరువు పేర్పడియున్నది. క్షామప్రాంతములుగా ప్రకటింపబడని తావులకంటె మున్నగు ప్రదేశములలో నూలువడుకు పరిశ్రమ అనేకవేలమందికి అన్నము పెట్టుచుండెను. కాని ఒకటి రెండు మాసములనుండియు ఖద్దరు అమ్మకము కాకనిలిచిపోవుటచే యజమానులు పని ఆపివేయుచున్నారు. ఇందువల్ల ప్రజలు అన్నములకు అల్లాడుచున్నారు. కనుక ఈ ఒట్టను విడుదల చేసి, నూలు ఉత్పత్తిసాగించు టత్యవసరము. ఇతర ప్రాంతములలో పర్యటన గావించినమీదట సంఘమువారు అంతిమ నివేదను సమర్పించెదరు. సంఘమువారిప్పుడు అనంతపూరు జిల్లా వెళ్లుచున్నారు.

నండేఅబ్జర్వరు అపీలు

మదరాసు, ఆగస్టు 24:—

నండేఅబ్జర్వరు పత్రికపై సి. రాజగోపాలాచారిగారు దాఖలుచేసిన కేసులో శిక్షపై పత్రిక సంపాదకులగు పి. బాలసుబ్రహ్మణ్యమదల్యారు, ప్రచురణకర్త బకీంహాం స్టీనుగార్లు దాఖలుచేసిన అపీలును న్యా॥ హాపెలుగారు నేడు స్వీకరించిరి. అపీలు విచారణ ఆయోవరకు జరిమానా చెల్లించనక్కరలేదని ఉత్తరువుచేసిరి.

శ్రీ వి. కోదండరామిరెడ్డిగారి విడుదల

వెల్లూరు, ఆగస్టు 23:—

నెల్లూరుజిల్లాబోర్డు మాజీ అధ్యక్షులును, కాంగ్రెసు జాతీయోపసంఘ సభ్యుడును అగు వి. కోదండరామిరెడ్డిగారు, ఏవిధమగు మరణములు లేకుండగనే నేటిసాయంత్రము వెల్లూరు జైలునుండి విడుదలచేయబడిరి.

ఒ. వి. అలగన్ గారు (సంగల్పట్టునుండి డిటినూ) వారంరోజులు పెరోలుపై వదలబడిరి.

కమ్యూనిస్టుల ఆంగ్లపత్రిక 'పీపిల్స్‌వార్'నుండి ధరావతు

బొంబాయి, ఆగస్టు 23:—

కమ్యూనిస్టుపార్టీ ఆంగ్లపత్రిక పీపిల్స్ వార్ ప్రచురణకర్తనుంచి, ముద్రణశాలనుంచి చెరి రూ 1,500/- బొంబాయిప్రభుత్వం ఇండియన్ ప్రెస్ ఎమర్జన్సీపవర్సు యాక్టు క్రింద ధరావతుకోరింది. పోలీసులు ప్రచురణ సంస్థను శోధించి "కామ్రేడువీరుల పవిత్ర చరితం" అనే శీర్షికను మహారాష్ట్రభాషలో ప్రచురించిన కరపత్రాలను తీసుకుపోయారు.

వసువాంబ రెస్టారెంటు
బెంగుళూరురోడ్, బళ్లారి.
1943 ఆగస్టు 25-వ తేదీన తెరవబడును.
తీపి, కారపు పదార్థములను శీఘ్రముగా తయారుచేయుటలో 50 యేండ్ల అనభవము గలవారి మేనేజిమెంటు.
సి. కన్నయ్య,
(ఎన్స - ప్రొప్రయిటరు, అంబాభవన్, బళ్లారి, ప్రొప్రయిటరు.)

లైఫ్రన్ అనగా నేమో తెలియునా? గొప్ప మూలికా బలవర్ధకౌషధము (Tonic). సమస్త జనులును వాడవచ్చును. జబ్బుపడి యెండుకుపోయినవారికి యిది అమృతము వంటిది. ఆయుర్దాయమును పొడిగించును.
వెల రు. 2—0—0.
శివన్ అండ్ కో., తణుకు.

బ్రహ్మాండమైనది - శ్రేష్ఠమైనది
మద్రాసు
యుద్ధకార్యములప్రదర్శనము
ఐలెండ్ గ్రౌండులో
ఆగస్టు 27 నుంచి సెప్టెంబరు 6 వ తేదీవరకు.
ప్రవేశము ఉచితము.

దీర్ఘరోగ బాధితులకు దివ్యమైనఅవకాశం
ఉత్తమమైన ఔషధసలహా ఉచితము
సాహిత్యోపాధ్యాయ కవిరాజ శ్రీ రాజాని కాంతో విశ్వాస్, వైద్యశాస్త్రి, కవిభూషణగారు, బెంగాలులో సుప్రసిద్ధి గవర్నమెంటు రిజిస్టర్డ ఆయుర్వేద వైద్యులు (రిజిస్ట్రేషన్ నెం. 6001, కలకత్తా) వీరు ది 20-8-43 లగాయతు 5-9-43 వరకు కిలింద్రాబాదులో నుండి ప్రతిరోజు ఉదయం 8.30 గంటల నుంచి 11 గంటలవరకు, సాయంత్రం 4-30 నుంచి 7 గంటలవరకు కింగ్సవే నెం. 8408 మెహర్సు కారదాస్టోర్సు ఆఫీసువద్ద రోగుల కందరికి ఉచితంగా ఔషధ సలహా నొసంగుదురు.
మీ వ్యాధి యెంత దీర్ఘకాలముదైనా, ముదిరిపోయినా ఫరవాలేదు. ఈ వైద్యుని సలహా తీసికొని సాధన ఔషధాలయావారి శ్రేష్ఠమైన శుద్ధ ఆయుర్వేద ఔషధములను వాడినచో, మీకు తప్పక గుణములిగి, మీరు కోల్పోయిన ఆరోగ్యాన్ని తిరిగి సంపాదించుకొన గలరు.

ఔషధాలయపు అధ్యక్షులు:
డాక్టరు జోగీశ్ చంద్రఘోష్ ఎం. ఏ., ఆయుర్వేదశాస్త్రి, ఎఫ్.సి. ఎస్. (లండన్), ఎం. సి. ఎస్. (అమెరికా)
యిదివరలో భగల్‌పూరు కళాశాలలో కెమిస్ట్రీ ప్రొఫెసరు.

సాధనఔషధాలయ-ఢక్కా.
బ్రాంచీలు, ఏజన్సీలు యిండియాలో అంతటనూ, విదేశాలలోను కలవు
ఆంధ్ర, దత్తమండలాలు, నైజాం రాష్ట్రాలకు సోల్ ఏజంట్లు:—
శ్రీనివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీ మార్టు
రేపల్లె (గుంటూరు జిల్లా)

చెవుడు
"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికిసంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టునట్టి ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సందేహముగాపోవును. చెవిటివారు స్వచ్ఛముగావిందురు. చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తిచెవుడైనను, తీరని చెవుడైనను, జ్వరములవలనగాని, నరములబలహీనతవలనగాని గొంతునప్పవలనగాని, ముక్కుమరియే ఇతర అవయవములవల్ల గాని కలిగిన చెవుడైనను అనుమానము లేకుండ మానును. చీముకారుటకూడ ఆగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును. ఈఔషధమునుచే వేనకొలదులు చెవిటివారు బాగుగా వినగల్గుచున్నారు. ధర రు. 10 పోస్టేజి వేరు.
ఏజంట్లు:—ఆప్సా అండు కంపెనీ, 286, చైనాబజారురోడ్డు, మద్రాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad,
at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.